




మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

RNI: APTEL/2020/79173 జాతీయ తెలుగు దినపత్రిక

www.swarnasagaram.com

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 82 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | బుధవారం 1 ఏప్రిల్ 2026 | వెల : 2-00




# అమరావతికి అందలం

### నేడు పార్లమెంటు ముందుకు బిల్లు

### రాజధానిగా చట్టబద్ధత కల్పించడమే లక్ష్యం

### చర్చించి, ఆమోదించనున్న లోక్‌సభ

### గురువారం రాజ్యసభకు..

**దిల్లీ/అమరావతి, స్వర్ణసాగరం**

ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు పార్లమెంటు ముందుకు రానుంది. 2024 జూన్ 2 నుంచి ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని ప్రకటిస్తూ విభజన చట్టం-2014లోని సెక్షన్ 5(2)కి సవరణ చేస్తూ కేంద్ర హోం శాఖ రూపొందించిన బిల్లును ఆ శాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. దీనిపై సుమారు రెండు గంటలపాటు చర్చించిన తర్వాత మూజువాణి ఓటుతో ఆమోదించనున్నారు. అనంతరం గురువారం ఈ బిల్లు రాజ్యసభ ముందుకు రానుంది. ఒక రాష్ట్ర రాజధానికి ప్రత్యేకంగా పార్లమెంటు చట్టబద్ధత కల్పించే ఈ బిల్లు ఇటు ఆంధ్రప్రదేశ్, అటు స్వతంత్ర భారత సమాఖ్య చరిత్రలో ఒక మైలురాయిగా నిలవనుంది. రాష్ట్ర విభజన తర్వాత నవ్యాంధ్రలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఏర్పడిన తొలి ప్రభుత్వం అమరావతిని రాజధానిగా ఎంపిక చేసి, ఏపీసీఆర్‌డీఏ చట్టం ద్వారా ప్రకటించింది. అయితే 2019లో వచ్చిన వైకాపా ప్రభుత్వం దాన్ని రద్దు చేసి మూడు రాజధానుల పేరిట మూడుముక్కలాట ఆడిన నేపథ్యంలో రాజధానిపై అనిశ్చితి కొనసాగింది. దానివల్ల అటు భూములిచ్చిన రైతులు, ఇటు వివిధ ప్రాజెక్టుల్లో పెట్టుబడి పెట్టినవారిలో భవిష్యత్తుపై భయాందోళనలు తలెత్తాయి. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి అనిశ్చితి కొనసాగడం మంచిది కాదని భావించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమరావతే ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధాని అని చట్టబద్ధంగా ప్రకటించి, అందరిలో భరోసా కల్పించేలా ఇప్పుడు ఈ బిల్లును తీసుకొస్తున్నాయి. '2014లో చేసిన విభజన చట్టంలోని సెక్షన్ 5(1)లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాజధానిగా ఉన్న హైదరాబాద్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాటి నుంచి పదేళ్లకు మించకుండా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల ఉమ్మడి రాజధానిగా ఉంటుంది' అని పేర్కొన్నారు. 'సెక్షన్ 5(2)లో ఆ కాల పరిమితి ముగిశాక తెలంగాణకు రాజధానిగా హైదరాబాద్, ఏపీకి కొత్త రాజధాని ఉంటుంది' అని పేర్కొన్నారు. - మిగతా3లో



## ప్రపంచ మార్కెట్‌లో విశ్వసనీయ సెమీకండక్టర్ సప్లయర్‌గా భారత్

- గుజరాత్‌లోని సనంద్‌లో కైనెస్ సెమీకండక్టర్ ప్లాంట్‌ను ప్రధాని మోదీ
- ఇది కేవలం పారిశ్రామిక విధానం మాత్రమే కాదు, భారతదేశ ఆత్మవిశ్వాసానికి నిదర్శనమని వెల్లడి

2



## ఎల్‌డీఎఫ్ గెలవాలని మోదీ కోరుకుంటున్నారు

- కేరళలోని కన్నూర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాహుల్ గాంధీ
- భారత్- అమెరికా వాణిజ్య ఒప్పందంతో దేశ భవిష్యత్‌ను ప్రధాని నరేంద్ర మోదీ తాకట్టు పెట్టారని ఆరోపణ
- సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఆ పార్టీ నేతలు బీజేపీతో జత కట్టారు
- శబరిమల గోల్డ్ స్కాంపై మోదీ మాట్లాడరేం?



## బంగాల్‌లో రాజకీయ వారసులదే హవా

- టికెట్ల కేటాయింపులో వారికే పెద్దపీట
- అన్ని పార్టీలదీ అదే బాట
- టికెట్ల కేటాయింపులో రాజకీయ వారసులకే పెద్దపీట
- వామపక్షాలు, బీజేపీ సహా అన్ని పార్టీలదీ అదే బాట
- బంగాల్‌లోనూ మారిపోయిన రాజకీయ ముఖచిత్రం
- ఒకప్పుడు విద్యార్థి, కార్మిక, ప్రజా ఉద్యమాల నుంచి నేతల ఎదుగుదల

2

# రాష్ట్రంలో గూండా రాజ్యం

- వ్యవస్థలను దిగజార్చేలా పోలీసుల తీరు
- వైఎస్సార్‌సీపీ కేడర్ ఎవరూ భయపడొద్దు
- టీడీపీ గూండాల దాడులను దీటుగా ఎదుర్కొందాం
- పార్టీ అండగా ఉంటుంది
- గురజాల వైఎస్సార్‌సీపీ నేతలకు పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ భరోసా

**అమరావతి, స్వర్ణసాగరం**

రాష్ట్రంలో పోలీసుల అండతో పాలకులు గూండా రాజ్యం నడుపుతున్నారని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. టీడీపీ గూండాల దాడులను దీటుగా ఎదుర్కొందామని, వైఎస్సార్‌సీపీ కేడర్ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైఎస్ జగన్ భరోసా ఇచ్చారు. పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గానికి చెందిన - మిగతా3లో





## బంగాల్‌లో ఓటర్ల హక్కులకు ముప్పు

- ఈసీ చర్యలపై మమత ఫైర్
- ఎస్ఐఆర్ ప్రక్రియ పేరుతో నిజమైన ఓటర్లను తొలగిస్తున్నారన్న ఆరోపణ
- ఈసీకి లేఖ రాసిన మమతా బెనర్జీ
- ఇతర రాష్ట్రాల నుంచి అక్రమ ఓటర్లను చేర్చే ప్రయత్నం చేస్తున్న బీజేపీపై విమర్శలు

2

# ప్రగతి ప్రేరకంగా క్వాంటమ్ వ్యాలీ



- అమరావతిలో హార్డ్‌వేర్ తయారీ మన లక్ష్యం
- క్వాంటమ్ అప్లికేషన్లతో రాష్ట్రానికి తొలి ప్రయోజనం
- రౌండ్‌టేబుల్ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి, స్వర్ణసాగరం**

అమరావతి క్వాంటమ్ వ్యాలీ (ఏక్యూవీ) దేశానికి ప్రగతి ప్రేరకంగా, నూతన దిశకు నిర్దేశకంగా మారుతుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. జాతీయ క్వాంటమ్ మిషన్ (ఎన్‌క్యూఎం) లక్ష్యాలను అందిపుచ్చుకుని తొలి క్వాంటమ్ వ్యాలీని ఏర్పాటు చేశామన్నారు. క్వాంటమ్ కంప్యూటింగ్ పాలసీ రూపొందించిన మొదటి రాష్ట్రంగా ఇప్పటికే ప్రయాణం ప్రారంభించామని చెప్పారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన అమరావతి క్వాంటమ్ వ్యాలీ.. క్వాంటమ్ హార్డ్‌వేర్ మాన్యుఫ్యాక్చరింగ్ ఎకోసిస్టమ్‌పై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. 'రెండేళ్లలో దేశీయంగా క్వాంటమ్ కంప్యూటింగ్ పరికరాల ఉత్పత్తి దిశగా కార్యాచరణ - మిగతా3లో

# అన్ని మతాలు సహనాన్ని, శాంతిని బోధిస్తాయి'

పశ్చిమాసియాలో యుద్ధం అంతకంతకూ తీవ్రమవుతున్న నేపథ్యంలో టిబెట్ బౌద్ధమత ఆధ్యాత్మిక గురువు, నోబెల్ గ్రహీత దలైలామా కీలక వ్యాఖ్యలు చేశారు. అన్ని మతాలు సహనాన్ని, శాంతిని బోధిస్తాయని తెలిపారు. హింసను ఖండిస్తాయని పేర్కొన్నారు. ఏ ఆధ్యాత్మిక సంప్రదాయంలోనూ హింసకు స్థానం లేదని వెల్లడించారు. అలాగే, మతాల మధ్య కరుణ, సహనం, సామరస్యం వంటి ఉమ్మడి విలువలను ప్రముఖంగా ప్రస్తావించారు. పశ్చిమాసియాలో శాంతి కోసం ఇటీవలే పోప్ లియో-14 చేసిన విజ్ఞప్తిని దలైలామా పునరుద్ఘాటించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు. “పామ్ సండే ప్రార్థనల సందర్భంగా పోప్-14 శాంతి కోసం శక్తివంతమైన విజ్ఞప్తిని నేను మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నాను. శాంతి కోసం ఆయుధాలను విడిచిపెట్టాలని, హింసను త్యజించాలని ఆయన చేసిన పిలుపు నన్ను ఎంతగానో కదిలించింది. ఎందుకంటే అన్ని ప్రధాన మతాలు ఇదే సారాంశాన్ని భోదిస్తాయి. క్రైస్తవ మతం, బౌద్ధ మతం, ఇస్లాం, హిందూ మతం, యూదు మతం లేదా ప్రపంచంలోని ఏ గొప్ప ఆధ్యాత్మిక సంప్రదాయాన్ని చూసినా వాటి సందేశం ప్రాథమికంగా ఒక్కటే. ప్రేమ, కరుణ, సహనం ఆత్మ నిగ్రహం. ఈ మతాల బోధనలలో దేనిలోనూ హింసకు స్థానం లేదు. హింస మరింత హింసను మాత్రమే సృష్టిస్తుంది. అది శాంతికి ఎప్పటికీ శాశ్వత పునాది కాదని చరిత్ర మనకు పదేపదే తెలియజేసింది. “ అని దలైలామా అభిప్రాయపడ్డారు.

**యావత్ ప్రపంచ ప్రజలు శాంతి కోసం కృషి చేయాలి : దలైలామా**

ప్రపంచ ఐక్యతకు టిబెట్ బౌద్ధమత ఆధ్యాత్మిక గురువు



దలైలామా పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు శాంతి కోసం కృషి చేయాలని కోరారు. పశ్చిమాసియా సహా ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న హింస, సంఘర్షణలు త్వరగా ముగియాలని ఆకాంక్షించారు. “పశ్చిమాసియా, రష్యా-ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న సంఘర్షణలకు శాశ్వత పరిష్కారం చర్చలు, దౌత్యం, పరస్పర గౌరవంపై ఆధారపడి ఉంటుంది. మనమందరం తోబుట్టువులమనే అవగాహనతో ఈ సంఘర్షణలను పరిష్కరించుకోవాలి.” అని దలైలామా అభిప్రాయపడ్డారు.

**శాంతికి పిలుపునిచ్చిన పోప్**

కొద్ది రోజుల క్రితం రోమ్‌లోని సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో జరిగిన పామ్ సండే ప్రార్థనల సందర్భంగా పశ్చిమాసియా సంక్షోభం గురించి పోప్ లియో-14 పరోక్షంగా స్పందించారు. యుద్ధం చేసేవారి ప్రార్థనలను దేవుడు (యేసు క్రీస్తు) ఆలకించడని అన్నారు. పైగా ఆ ప్రార్థనలను తిరస్కరిస్తాడని చెప్పారు. పీడితుల పక్షాన దేవుడు నిలుస్తాడని తెలిపారు. అలాగే ప్రపంచవ్యాప్తంగా శాంతికి పిలుపునిచ్చారు.

**జీసస్ యుద్ధాన్ని తిరస్కరిస్తాడు : పోప్ లియో-14**

“సోదర సోదరీమణులారా మన దేవుడు యేసు శాంతికే రాజు. ఆయన యుద్ధాన్ని తిరస్కరిస్తాడు. యుద్ధాన్ని సమర్థించుకోవడానికి యేసును ఎవరూ ఉపయోగించుకోలేరు. జీసస్ యుద్ధం చేసేవారి ప్రార్థనలను వినడు. వాటిని తిరస్కరిస్తాడు. పశ్చిమాసియాలోని క్రైస్తవుల కోసం నేను ప్రత్యేకంగా ప్రార్థిస్తున్నాను. వారు ఈ పవిత్ర దినాల ఆచారాలను పాటించలేకపోతున్నారు.” అని పోప్ లియో-14 పేర్కొన్నారు. ఈ క్రమంలో పోప్ చేసిన శాంతి విజ్ఞప్తిని దలైలామా సమర్థిస్తూ సోషల్ మీడియాలో తాజాగా పోస్ట్ పెట్టారు. పోప్ లియో-14 చేసిన వ్యాఖ్యలపై స్పందించని అమెరికా వైట్‌హౌస్ పత్రికా కార్యదర్శి కరోలిన్ లివిట్‌ను విలేకరులు అడిగారు. ఈ క్రమంలో ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. “అమెరికా దాదాపు 250 ఏళ్ల క్రితం యూదు-క్రైస్తవ విలువలే పునాదిగా స్థాపితమైంది. యూఎస్ చరిత్రలో అత్యంత కష్టకాలాల్లో అధ్యక్షులు, యుద్ధ శాఖ అధిపతులు, దేశ సైనికులు ప్రార్థనలు చేయడం మనం చూశాం. అమెరికా సైన్యాధిపతి గానీ, స్వయంగా అధ్యక్షుడు గానీ దేశ సైనికుల కోసం, అలాగే విదేశాల్లో ఉంటూ మన దేశానికి సేవలందిస్తున్న వారి కోసం ప్రార్థించమని అమెరికన్ ప్రజలకు పిలుపునివ్వడంలో ఎటువంటి తప్పు ఉందని నేను భావించడం లేదు. వాస్తవానికి అది ఒక అత్యంత గొప్ప కార్యమని నేను భావిస్తున్నాను” అని కరోలిన్ లివిట్ అభిప్రాయపడ్డారు.

# బంగాల్‌లో రాజకీయ వారసులదే హవా

మమతా బెనర్జీ నుంచి బుద్ధదేవ్ భట్టాచార్జీ వరకు, సోమేన్ మిత్రా, ప్రియా రంజన్ దాస్ మున్షీ నుంచి బిమన్ బోస్ వరకు బంగాల్‌కు చెందిన ఎందరో ప్రముఖ నేతలు విద్యార్థి రాజకీయాలు, కార్మిక పోరాటాలు, ప్రజా ఉద్యమాల ద్వారానే ఎదిగారు. కానీ ఇప్పుడీ రాష్ట్రంలోనూ రాజకీయ సంస్కృతి మారుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), బీజేపీ, కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ సహా అన్ని పార్టీల్లోనూ వారసత్వ రాజకీయాల జాడ కనిపిస్తోంది. ఈసారి ఈ పార్టీలన్నీ ఎంతోమంది రాజకీయ వారసులకు సగౌరవంగా అసెంబ్లీ టికెట్లను ఇచ్చుకున్నాయి. పార్టీలవారీగా టికెట్లను పొందిన ప్రముఖ రాజకీయ వారసులు ఎవరు? వారసత్వ రాజకీయాలను ప్రోత్సహించాల్సిన అనివార్య స్థితికి పార్టీలు ఎందుకు చేరాయి? స్వశక్తితో ఎదిగే కొత్త తరం నేతల పరిస్థితేంటి? ఈ కథనంలో తెలుసుకుందాం.

**గతమెంతో ఘనం : దారితప్పిన రాజకీయం**

గతంలో బంగాల్ పాలిటిక్స్ యావత్ దేశానికి ఆదర్శంగా నిలిచేవి. ఈ రాష్ట్రాన్ని వివిధ కాలాల్లో దాదాపు 25 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ పాలించింది. ఇక వామపక్ష కూటమి (లెఫ్ట్ ఫ్రంట్) వరుసగా 34 సంవత్సరాల పాటు (1977 నుంచి 2011 వరకు) పాలించింది. అప్పట్లో బంగాల్ రాష్ట్ర కాంగ్రెస్ కానీ, వామపక్షాలు కానీ వారసత్వ రాజకీయాలను పెద్దగా ప్రోత్సహించేవి కావు. ఈ కారణం వల్లే ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని మమతా బెనర్జీ, బుద్ధదేవ్ భట్టాచార్జీ, సోమేన్ మిత్రా, ప్రియా రంజన్ దాస్ మున్షీ, బిమన్ బోస్ లాంటి నేతలకు ఎన్నికల్లో పోటీచేసే అవకాశాలు లభించాయి. కానీ ఇప్పుడు బంగాల్‌లో అన్ని పార్టీలూ ఇంటి పేరును, రాజకీయ నేపథ్యాన్ని, ధన బలాన్ని చూసి అసెంబ్లీ టికెట్లు ఇవ్వడం మొదలుపెట్టాయి. 2026 అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీలు విడుదల చేసిన అభ్యర్థుల జాబితాల్లో ఈ విషయం స్పష్టంగా కనిపిస్తోంది. వాటిలో రాజకీయ ప్రముఖుల కుమారులు, కుమార్తెలు, సోదరులు, జీవిత భాగస్వాముల పేర్లు ఎన్నో కనిపిస్తున్నాయి.

**వారసత్వ రాజకీయాలపై పార్టీల యూటర్న్**

“ఒకప్పుడు వారసత్వ రాజకీయాలను చాలా వరకు పార్టీలు విమర్శించేవి. కానీ ఇప్పుడు ఏ పార్టీ కూడా వాటిని విమర్శించే స్థితిలో లేదు. ఎందుకంటే అన్ని పార్టీలూ వారసత్వ రాజకీయాలకే పెద్దపీట వేస్తున్నాయి. రాజకీయ నేపథ్యం కలిగిన గెలుపు గుర్రాలను (అభ్యర్థులను) తప్ప మరే విషయాన్ని పార్టీలు పెద్దగా పట్టించుకోవడం లేదు. వారసత్వ రాజకీయాలకు తాము వ్యతిరేకమని గట్టిగా చెప్పుకునే బీజేపీ, వామపక్షాలు కూడా ఇప్పుడు యూటర్న్ తీసుకున్నాయి. అందువల్లే బంగాల్ రాజకీయ ముఖచిత్రం మారిపోయింది. ఒకప్పుడు రాష్ట్రంలోని విద్యార్థి సంఘాలు, కార్మిక సంఘాలు, ప్రజా ఉద్యమాల నుంచి నేతలు ఎదిగేవారు. ఇప్పుడు కూడా అలాంటి ప్రజా నేతలున్నా, రాజకీయ పార్టీలు వాళ్లకు ఎన్నికల్లో పోటీచేసే



అవకాశాలను ఇవ్వడం లేదు” అని కోల్‌కతాకు చెందిన రాజకీయ విశ్లేషకుడు సుమన్ భట్టాచార్య తెలిపారు.

**విద్యార్థి యూనియన్లు బలహీనపడటంతో రాజకీయ శూన్యత**

“ప్రత్యేకించి బంగాల్‌లోని యూనివర్సిటీల విద్యార్థి యూనియన్లు బాగా బలహీనపడ్డాయి. ఇందువల్లే రాజకీయాల్లోకి ప్రవేశించే కొత్తతరం సంఖ్య తగ్గిపోయింది. రాష్ట్రంలో రాజకీయ శూన్యత ఏర్పడింది. ఒకప్పుడు జిల్లా స్థాయి నేత, విద్యార్థి నేత కూడా ఎమ్మెల్యే కావాలని కలలు కనేవారు. ఇప్పుడా పరిస్థితి లేదు. ఎన్నికలు డబ్బుమయం అయ్యాయి. రాజకీయ వారసత్వం కలిగిన వారికి ధన బలం ఉంటుంది. దానితో వాళ్లు పార్టీల టికెట్‌లను సాధిస్తున్నారు. ఎన్నికల్లో పోటీచేసి గెలుస్తున్నారు. పార్టీలు కూడా ఇలాంటి వాళ్లకే ప్రాధాన్యత ఇస్తున్నాయి” అని రాజకీయ విశ్లేషకుడు సుమన్ భట్టాచార్య చెప్పారు.

**గెలుపు అవకాశాల ప్రకారమే టికెట్ల కేటాయింపు : టీఎంసీ వర్గాలు**

“ఇప్పుడు అసెంబ్లీ టికెట్ల కేటాయింపు ప్రమాణాలు మారిపోయాయి. సైద్ధాంతికతతో పాటు పార్టీకి విధేయత, సుస్థిరమైన ప్రజా నెట్‌వర్క్ ఉన్నవారికే టికెట్లను ఇస్తున్నారు. ప్రజలు వారసత్వ రాజకీయాలను విమర్శిస్తుంటారు. కానీ అభ్యర్థులకు టికెట్లు ఇచ్చేటప్పుడు రాజకీయ పార్టీలు ప్రధానంగా ఆలోచించేది, ఎన్నికల్లో గెలుపు అవకాశాల గురించే. ఎవరైనా రాజకీయ నేతకు కుటుంబం ద్వారా నియోజకవర్గంలో ఇప్పటికే పట్టు ఉంటే, పార్టీ దాన్ని ఒక అడ్వాంటేజీగా పరిగణిస్తుంది. ప్రజా గుర్తింపు, కార్యకర్తల ఫాలోయింగ్ ఉన్నవాళ్లకే టికెట్లు లభిస్తాయి” అని పలువురు టీఎంసీ పార్టీ సీనియర్ నేతలు ఈటీవీ భారత్?తో చెప్పుకొచ్చారు.

**2026 పోల్స్ : బీజేపీ టికెట్లు పొందిన రాజకీయ వారసులు**

పూర్వ మేదినీపూర్ జిల్లాలోని ఎగ్రా అసెంబ్లీ స్థానాన్ని దివ్యేందు అధికారికి బీజేపీ కేటాయించింది. ఈయన సాక్షాత్తూ బీజేపీ నేత సువేందు అధికారి తమ్ముడే. సువేందు అధికారి సైతం ఈ ఎన్నికల్లో నందిగ్రామ్, భవానీపుర్ స్థానాల్లో పోటీ చేస్తున్నారు. అంటే ఒక్క కుటుంబానికే బీజేపీ 3 అసెంబ్లీ టికెట్లు ఇచ్చుకుంది.

గైఘాటా సిట్టింగ్ ఎమ్మెల్యే సుబ్రతా ఠాకూర్ ఈసారి మతువా నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. ఈయన కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ శాంతను ఠాకూర్ సోదరుడు. పలుకుబడిగల ఠాకూర్ కుటుంబానికి చెందినవారు. ఇక బగ్దా నుంచి బీజేపీ అభ్యర్థిగా శాంతను ఠాకూర్ భార్య సోమా పోటీ చేస్తున్నారు. ఈ స్థానంలో సోమాతో స్వయంగా ఆమె వదిన మధుపర్ణ (టీఎంసీ) తలపడుతున్నారు.

మాజీ ఎంపీ అర్జున్ సింగ్ కుమారుడు పవన్ సింగ్‌కు భట్‌పారా స్థానాన్ని బీజేపీ కేటాయించింది. ఇక అర్జున్ సింగ్ నోవాపారా స్థానం నుంచి పోటీ చేయనున్నారు.

బారానగర్ అసెంబ్లీ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా సజల్ ఘోష్ బరిలోకి దిగారు. ఈయన కాంగ్రెస్ మాజీ నాయకుడు ప్రదీప్ ఘోష్ కుమారుడు.

**వ్యక్తులకు పార్టీల్లో ప్రాధాన్యత పెరిగింది : బీజేపీ వర్గాలు**

“బంగాల్‌లో రాజకీయాలు చాలా మారాయి. గతంతో పోలిస్తే ఇప్పుడు వ్యక్తులకు పార్టీల్లో ప్రాధాన్యత పెరిగింది. అందుకే రాజకీయ పలుకుబడి ఉన్న కుటుంబాలకు టికెట్ల కేటాయింపులో ఎక్కువ ప్రాధాన్యత లభిస్తోంది” అని సీనియర్ బీజేపీ నేత ఒకరు చెప్పారు.

**కాంగ్రెస్ టికెట్లు పొందిన రాజకీయ వారసులు**

బంగాల్‌లో ఉనికిని చాటుకునేందుకు పోరాడుతున్న కాంగ్రెస్ కూడా వారసత్వ రాజకీయాలకే ప్రాధాన్యతను ఇస్తోంది.

కాంగ్రెస్ దిగ్గజం ఏబీఏ ఘనీ ఖాన్ చౌదరి మేనకోడలు, మాజీ ఎంపీ మౌసమ్ నూర్ గతంలో టీఎంసీ పార్టీలో ఉండేవారు. ఆమె ఈసారి మాలతీపుర్ అసెంబ్లీ స్థానం కోసం కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. “ఇది భావోద్వేగభరితమైన క్షణం. నా సొంత ఇంటికి మళ్లీ వచ్చినట్టుగా ఉంది. మా కుటుంబాన్ని ఏకం చేసి, ఘనీ ఖాన్ చౌదరి వారసత్వాన్ని బలోపేతం చేయాలని భావిస్తున్నాను” అని మౌసమ్ నూర్ పేర్కొన్నారు.

పురూలియాలోని బగ్మండి స్థానంలో కాంగ్రెస్ మాజీ ఎంపీ దేబేంద్ర మహతో కుమారుడు నేపాల్ మహతోను బరిలోకి దింపారు. బల్లిగంజ్ స్థానంలో మాజీ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు సోమేన్ మిత్రా కుమారుడు రోహన్ మిత్రాకు టికెట్‌ను కేటాయించారు. ఉత్తర బంగాల్‌లోని గోల్‌పోఖర్ స్థానం నుంచి అలీ ఇమ్రాన్ రామ్జ్ పోటీ చేస్తున్నారు. ఆయన మాజీ ఫార్వర్డ్ బ్లాక్ ఎమ్మెల్యే మహమ్మద్ రంజాన్ అలీ కుమారుడు.

2026 పోల్స్ : సీపీఎం టికెట్లు పొందిన రాజకీయ వారసులు

వామపక్షాలు ఒకప్పుడు వారసత్వ రాజకీయాలను తీవ్రంగా వ్యతిరేకించేవి. కానీ ఇప్పుడవి యూటర్న్ తీసుకున్నాయి.

రాజర్‌హాట్-న్యూ టౌన్ స్థానంలో మాజీ మంత్రి గౌతమ్ దేబ్ కుమారుడు సప్తర్షి దేబ్‌కు సీపీఎం టికెట్‌ను కేటాయించింది. మాజీ ఎమ్మెల్యే పద్మా నిధి ధర్ మనవరాలు దీప్సితా ధర్ నార్త్ దమ్ దమ్ స్థానం నుంచి సీపీఎం తరపున పోటీ చేస్తున్నారు.

# బంగాల్‌లో ఓటర్ల హక్కులకు ముప్పు

బంగాల్ అసెంబ్లీ ఎన్నికల ముందు రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఎన్నికల కమిషన్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పేరుతో నిజమైన ఓటర్లను జాబితా నుంచి తొలగించే ప్రమాదం ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు మూడు పేజీల లేఖ రాసిన మమత, ఈసీ తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల ప్రజాస్వామ్య, రాజ్యాంగ హక్కులను దెబ్బతీసేలా ఉన్నాయని పేర్కొన్నారు. “ఒక రాజ్యాంగ సంస్థ నుంచి ఆశించే ప్రమాణాలు ఇవి కావు” అని ఆమె లేఖలో స్పష్టం చేశారు. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలు నిర్వహించడం ఈసీ బాధ్యత అని గుర్తుచేశారు. ఇక బంగాల్‌లో ఎన్నికలు రెండు దశల్లో జరగనున్నాయి. ఏప్రిల్ 23, 29 తేదీల్లో పోలింగ్ జరుగగా, మే 4న ఫలితాలు వెల్లడించనున్నారు. ఇదే సమయంలో, బీజేపీపై కూడా మమతా ఘాటు విమర్శలు చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి అక్రమ ఓటర్లను బంగాల్ ఓటర్ల జాబితాలో చేర్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. బిహార్, రాజస్థాన్, హరియాణా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఓటర్లను తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు.

**బీజేపీకి బంగాల్ ప్రజలపై గౌరవం లేదు!**

పశ్చిమ మేదినిపుర్ జిల్లా చంద్రకోణాలో జరిగిన ఎన్నికల సభలో మాట్లాడిన మమతా, ఒక్క రోజులోనే సుమారు 30 వేల కొత్త ఓటర్ల నమోదు ఫారాలు సమర్పించారని తెలిపారు. దీనిపై సమాచారం అందడంతో అభిషేక్ బెనర్జీ తన ప్రచారాన్ని మధ్యలో వదిలి ఈసీ కార్యాలయానికి వెళ్లాల్సి వచ్చిందని చెప్పారు. బీజేపీకి బంగాల్ ప్రజలపై గౌరవం లేదని, ఎన్నికల్లో గెలవడానికి ఏమైనా చేయడానికి సిద్ధంగా ఉందని మమతా విమర్శించారు. ూ×= ప్రక్రియ పేరుతో మహిళలు, మైనారిటీల పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తున్నారని ఆరోపించారు.

**నాన్ వెజ్‌పై నిషేధం విధించే ప్రమాదం**

“బీజేపీ, ఈసీ కలిసి ప్రజల పౌరసత్వం, రాజ్యాంగ హక్కులను లాక్కుంటున్నాయి. దీనికి వ్యతిరేకంగా మేము చివరి వరకు పోరాడుతాం” అని మమత స్పష్టం చేశారు. అలాగే, బీజేపీ అధికారంలోకి వస్తే బంగాల్? ప్రజల ఆహారపు అలవాట్లపై కూడా నియంత్రణలు విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రత్యేకంగా నాన్-వెజ్ ఆహారంపై నిషేధం విధించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చీ=జ అమలు చేయాలని చూస్తోందని, అయితే తమ ప్రభుత్వం ఉన్నంత కాలం బంగాల్?లో చీ=జకి అనుమతి ఇవ్వబోమని మమత తేల్చి చెప్పారు. డిటెన్షన్ క్యాంపుల ఏర్పాటుకు కూడా తాము వ్యతిరేకమని తెలిపారు. ఇంకా బ్యాంకురా, బిష్ణుపుర్, గర్బేటా ప్రాంతాల్లో జరిగిన సభల్లో మమతా బీజేపీపై తీవ్ర విమర్శలు చేశారు. లక్షలాది నిజమైన ఓటర్ల పేర్లు తొలగించారని, అల్లర్లకు ప్రోత్సాహం ఇచ్చారని, రాష్ట్రానికి రావాల్సిన నిధులను అడ్డుకున్నారని ఆరోపించారు.

**బంగాలీ మాట్లాడే వలస కార్మికులను వేధిస్తోందంటూ!**

బీజేపీ ఒక బార్బరిక్ పార్టీ అని, బంగాలీ మాట్లాడే వలస కార్మికులను వేధిస్తోందని మమతా విమర్శించారు. బెంగాల్ యువత ప్రతిభ, సంస్కృతి, విజయాలపై బీజేపీకి అసూయ ఉందని వ్యాఖ్యానించారు. తనను కొనుగోలు చేయలేరనే కారణంతోనే బీజేపీ నాయకులు తనను ద్వేషిస్తున్నారని కూడా మమతా పేర్కొన్నారు. ఇక ఈ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ అభ్యర్థులెవరో పట్టించుకోకుండా, తానే అన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థినిగా భావించి ఓటు వేయాలని ప్రజలను కోరారు. మరోవైపు, బీజేపీ నకిలీ ఓటర్ల నమోదు చేసిందంటూ టీఎంసీ ఆరోపించిన నేపథ్యంలో విచారణ జరుపుతామని బంగాల్ ప్రధాన ఎన్నికల అధికారి మనోజ్ కుమార్ అగర్వాల్ తెలిపారు.

## ప్రపంచ మార్కెట్‌లో విశ్వసనీయ సెమీకండక్టర్ సప్లయర్‌గా భారత్

దేశంలోని ప్రతి ఉత్పత్తి రంగంలో స్వయం సమృద్ధి సాధించడమే లక్ష్యంగా గత బడ్జెట్లో తాము సెమీకండక్టర్ మిషన్ 2ను ప్రారంభించామని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. గుజరాత్‌లోని సనంద్‌లో కైనెస్ సెమీకండక్టర్ ప్లాంట్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపచం సెమీకండక్టర్ సప్లై చైన్?లో ఒక భారతీయ కంపెనీ చేరడం చాలా గర్వకారణమని అన్నారు. ప్రపంచ మార్కెట్లో విశ్వసనీయ సెమీకండక్టర్ సరఫరాదారుగా భారత్ తన పాత్రను బలోపేతం చేసుకుంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కొవిడ్?-19 మహమ్మారి సమయంలో సరఫరా గొలుసులో అంతరాయం ఏర్పడినప్పుడు, భారత్ సెమీకండక్టర్ తయారీకి కేంద్రంగా మారాలని మా ప్రభుత్వం నిర్ణయించుకుంది. అందుకే భారత్? 2021లో సెమీకండక్టర్ మిషన్?ను ప్రారంభించిందని ఆయన అన్నారు. అయితే ఇది కేవలం ఒక పారిశ్రామిక విధానం మాత్రమే కాదని, భారతదేశ ఆత్మవిశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. 21వ శతాబ్దపు మార్పులకు భారత్ కేవలం ఒక సాక్షిగా కాకుండా, ఆ మార్పునకు నాయకత్వం వహించే సంకల్పంతో ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. మంగళవారం గుజరాత్‌లోని సనంద్‌లో కైనెస్ సెమీకండక్టర్ ప్లాంట్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. మైక్రాన్ ప్లాంట్ తర్వాత దేశంలో అందుబాటులోకి వచ్చిన రెండో అతిపెద్ద సెమీకండక్టర్ యూనిట్ ఇదే కావడం విశేషం. సుమారు రూ.3,300 కోట్ల పెట్టుబడితో నిర్మించిన ఈ ప్లాంట్, చిప్‌ల తయారీలో భారతదేశాన్ని స్వావలంబన దిశగా నడిపించనుంది. ఇక్కడ ప్రధానంగా అడ్వాన్స్‌డ్ ఇంటెలిజెంట్ పవర్ మాడ్యూల్స్-'ఐపీఎం'లను తయారు చేస్తారు. ఎలక్ట్రిక్ వాహనాలు, పారిశ్రామిక మోటార్ డ్రైవ్‌లు, గృహోపకరణాల్లో విద్యుత్ వినియోగాన్ని సమర్థవంతంగా నియంత్రించడానికి ఈ ఐపీఎంలు ఎంతో కీలకం. ఆటోమోటివ్, ఇండస్ట్రియల్ అప్లికేషన్లకు అవసరమైన కాంపాక్ట్, రిలయబుల్ పవర్ స్విచింగ్ సెమీకండక్టర్లను ఈ ప్లాంట్‌లో ఉత్పత్తి చేయనున్నారు. అన్ని దశలు పూర్తయిన తర్వాత ఈ ప్లాంట్ నుంచి రోజుకు 63.3 లక్షల యూనిట్ల ఉత్పత్తి జరగనుంది. భారత చిప్ ఎకోసిస్టమ్‌లో ఉన్న అంతరాన్ని పూరించడమే కాకుండా, ప్రపంచ సెమీకండక్టర్ మార్కెట్‌లో భారత్ కీలక శక్తిగా ఎదగడానికి ఈ ప్లాంట్ దోహదపడనుంది.

**సమ్రాట్ సంప్రతి మ్యూజియం ప్రారంభం**

మరోవైపు, మహావీర్ జయంతిని పురస్కరించుకుని గుజరాత్‌లోని కోబా గ్రామంలో నిర్మించిన సమ్రాట్ సంప్రతి మ్యూజియంను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. మహావీర్ జైన ఆరాధన కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ మ్యూజియాన్ని జైన గురువుల సమక్షంలో మోదీ ఆవిష్కరించారు. జైన వారసత్వం, అహింసా విలువల చాటిచెప్పేలా ఈ మ్యూజియాన్ని తీర్చిదిద్దారు. ఈ మ్యూజియానికి మౌర్య చక్రవర్తి అశోకుడి మనవడైన సమ్రాట్ సంప్రతి మహారాజ్ పేరు పెట్టారు. మ్యూజియంలో ప్రాచీన భారతదేశ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వైభవాన్ని ప్రదర్శించే 2వేల కన్నా ఎక్కువ అరుదైన కళాఖండాలు ఉన్నాయి. శతాబ్దాల నాటి రాతి, లోహ విగ్రహాలు, పురాతన రాతప్రతులు, నాణేలలను ఇక్కడ పొందుపర్చారు. సందర్శకులకు సరికొత్త అనుభూతిని అందించడానికి అత్యాధునిక ఆడియో-విజువల్ టెక్నాలజీని ఇక్కడ వినియోగించారు. వాటన్నిటినీ ప్రధాని మోదీ సందర్శించారు. అక్కడి జైన మతగురువులతో సంభాషించారు.

## ఎల్‌డీఎఫ్ గెలవాలని మోదీ కోరుకుంటున్నారు

భారత్- అమెరికా వాణిజ్య ఒప్పందంతో దేశ భవిష్యత్‌ను ప్రధాని నరేంద్ర మోదీ తాకట్టు పెట్టారని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆ ఒప్పందం వల్ల దేశ రైతులపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆక్షేపించారు. కేరళలోని కన్నూర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాహుల్ గాంధీ, బీజేపీకి లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్‌కి మధ్య చీకటి ఒప్పందం ఉందన్నారు. ఆ రెండింటితో కాంగ్రెస్ నేతృత్వంలోని ఖణఖీ పోరాడుతోందని వెల్లడించారు. సీపీఐ (ఎం) ఏమాత్రం వామపక్ష పార్టీ కాదని, అతివాద రైట్‌వింగ్ పార్టీ అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఆ పార్టీ నేతలు బీజేపీతో జత కట్టారని విమర్శించారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో ూణఖీ గెలవాలని నరేంద్ర మోదీ కోరుకుంటున్నారని రాహుల్ ఆరోపించారు.

నరేంద్ర మోదీని డొనాల్డ్ ట్రంప్ ఎలాగైతే నియంత్రిస్తున్నారో అలాగే కేరళ ముఖ్యమంత్రిని ప్రధాని నియంత్రిస్తున్నారు. తన కేసు విషయంలో నరేంద్ర మోదీ చర్యలు తీసుకోవడం లేదని కేరళ సీఎంకు తెలుసు. తనను జైలులో ఉంచేందుకు కావాల్సిన తాళం చెవి మోదీ దగ్గర ఉందని కూడా కేరళ సీఎంకు తెలుసు. నరేంద్ర మోదీని కాంగ్రెస్, రాహుల్ గాంధీ విమర్శించడం మీరు చూస్తారు. కానీ, మోదీని కేరళ సీఎం విమర్శించడం మీరు అసలే చూడలేరు. అలానే కేరళ సీఎంను మోదీ విమర్శించడం కూడా చూడరు.

**శబరిమల గోల్డ్ స్కాంపై మోదీ మాట్లాడరేం?**

ఇతర చోట్ల మతం, దేవుడి గురించి మాట్లాడే మోదీ కేరళలో మాత్రం ఆ విషయాలను ప్రస్తావించరని రాహుల్ గాంధీ ఆరోపించారు. శబరిమల ఆలయంలో జరిగిన బంగారు తాపడాల కుంభకోణం గురించి ఇప్పటివరకు ఆయన ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. బంగారు తాపడాలు మాయమవడం వెనక సీపీఐ నేతల హస్తం ఉన్నందువల్లే ఈ విషయంలో బీజేపీ మౌనంగా ఉందని వ్యాఖ్యానించారు. బీజేపీతో సీపీఐ జత కట్టడం ఆ పార్టీలోని కొందరు సీనియర్ నేతలకు నచ్చలేదని, అందువల్లే వారు యూడీఎఫ్ మద్దతుతో స్వతంత్రులుగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని అన్నారు.

బీజేపీకి వ్యతిరేకంగా పోరాడుతున్న వారిపై దాడి జరుగుతుందని రాహుల్ గాంధీ చెప్పారు. “నాపై 36 కేసులు ఉన్నాయి. నా ఇంటిని లాక్కున్నారు. నా లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేశారు. ఈడీ నన్ను 55 గంటల పాటు విచారించింది. ఒకవేళ ముఖ్యమంత్రి విజయన్? నిజంగానే కాషాయ పార్టీకి ముప్పు అయితే ఆయనపై ఎన్నో ఏళ్లుగా ఉన్న అవినీతి కేసుల్లో కేంద్ర ఏజెన్సీలు ఎందుకు చర్యలు తీసుకోలేకపోయాయి. ఆయన పిల్లలను ఎందుకు విచారించలేదో నాకు చెప్పండి? ఆయనపై ఎందుకు దాడి జరగడం లేదో నాకు వివరించండి?” అని రాహుల్ గాంధీ అన్నారు.

## 35 ఏళ్ల తర్వాత 2 స్థానాల్లో మరో అగ్రనేత పోటీ

తమిళనాడు ఎన్నికల్లో 35 ఏళ్ల గ్యాప్ తర్వాత మరో అగ్రనేత రెండు అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయబోతున్నారు. ఈ అసెంబ్లీ పోల్స్‌లో పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్ స్థానాల్లో తమిళగ వెట్రి కజగం (టీవీకే) అధినేత, హీరో విజయ్ బరిలోకి దిగారు. చివరిసారిగా 1991లో మాజీ సీఎం జయలలిత(అన్నా డీఎంకే) బర్గూర్, కంగేయం స్థానాల్లో పోటీ చేసి గెలిచారు. ఆ తర్వాత కంగేయం స్థానానికి రాజీనామా చేసి, బర్గూర్ ఎమ్మెల్యేగా కొనసాగారు. ఆ తర్వాత మరో అగ్రనేత ఎవరూ రెండు స్థానాల్లో పోటీ చేయలేదు. మళ్లీ ఇన్నాళ్లకు దళపతి విజయ్ రెండు స్థానాల్లో పోటీకి సిద్ధమయ్యారు. అయితే, ఏప్రిల్ 23న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ ఎలాంటి ఫలితాన్ని సాధిస్తారు? జయలలిత లాగే డబుల్ ధమాకాను సొంతం చేసుకుంటారా? అనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. రెండు అసెంబ్లీ లేదా లోక్‌సభ స్థానాల నుంచి రాజకీయ అగ్రనేతలు పోటీ చేసే సంప్రదాయం 1950వ దశకం చివర్లోనే మొదలైంది. 1957 లోక్‌సభ ఎన్నికల్లో మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి తన సొంత రాష్ట్రం ఉత్తర్?ప్రదేశ్‌లోని బలరాంపూర్, మధుర స్థానాల నుంచి పోటీ చేశారు. ఆయన మధుర స్థానంలో ఓడిపోగా, బలరాంపూర్‌లో గెలిచారు. తదనంతర కాలంలో ఈ విధంగా రెండు లోక్‌సభ స్థానాల నుంచి పోటీ చేసిన ప్రముఖ నేతల్లో ములాయం సింగ్ యాదవ్, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, నరేంద్ర మోదీ ఉన్నారు.

**తమిళనాడులో జయలలితతోనే నాంది**

తమిళనాడు అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల చరిత్రను ఓసారి పరిశీలిస్తే, 2 స్థానాల్లో పోటీచేసిన తొలి నాయకురాలిగా జయలలిత నిలిచారు. అన్నా డీఎంకే పార్టీ అధినేత్రి హోదాలో 1991లో బర్గూర్, కంగేయం స్థానాల్లో ఆమె పోటీచేశారు. రెండుచోట్లా గెలిచి తన రాజకీయ సత్తాను చాటుకున్నారు. కంగేయం స్థానానికి రాజీనామా చేసి, బర్గూర్ ఎమ్మెల్యేగా కంటిన్యూ అయ్యారు. అయితే ఆ తర్వాత ఎప్పుడూ రెండు స్థానాల్లో జయలలిత పోటీ చేయలేదు. కానీ అనూహ్యంగా 1996 అసెంబ్లీ ఎన్నికల్లో బర్గూర్ స్థానంలో జయలలిత ఓటమిని ఎదుర్కొన్నారు. జయలలితపై డీఎంకే అభ్యర్థి సుగవనం గెలిచారు.

**2001లో నాలుగు స్థానాల్లో జయ నామినేషన్లు**

1996లో మన దేశంలో కీలకమైన ఎన్నికల సంస్కరణలు జరిగాయి. ఒక వ్యక్తి 2 స్థానాల(అసెంబ్లీ, లోక్‌సభ)కు మించి పోటీ చేయకూడదని ఆ సంస్కరణలు నిర్దేశించాయి. అయినప్పటికీ 2001 అసెంబ్లీ ఎన్నికల్లో ఏకంగా నాలుగు స్థానాల్లో (పుదుక్కొట్టై, భువనగిరి, క్రిష్ణగిరి, ఆండిపట్టి) జయలలిత నామినేషన్లు దాఖలు చేశారు.

# ప్రగతి ప్రేరకంగా క్వాంటమ్ వ్యాలీ

-మొదటిపేజీ తరువాయి

చేపట్టాలి. త్వరలో సిద్ధం కానున్న అమరావతి క్వాంటమ్ వ్యాలీ నుంచి క్వాంటమ్ కంప్యూటింగ్ పరికరాలు, ఇతర హార్డ్‌వేర్ ఉత్పత్తులు, ఆల్గరిథమ్స్ రూపకల్పన చేపట్టాలి. 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా 5 గ్లోబల్ క్వాంటమ్ హబ్స్‌లో ఒకటిగా ఏపీని తీర్చిదిద్దేలా కార్యాచరణ చేపట్టాలి. దీనికి అవసరమైన మౌలిక సదుపాయాలను అమరావతి క్వాంటమ్ వ్యాలీలో కల్పించడంతో పాటు హార్డ్‌వేర్, ఎకోసిస్టమ్ ఏర్పాటు చేయాలి' అని సీఎం నిర్దేశించారు. సమావేశానికి క్వాంటమ్ మిషన్ డైరెక్టర్ జేబీవీ రెడ్డి, రాష్ట్ర క్వాంటమ్ మిషన్ డైరెక్టర్ సీవీ శ్రీధర్, ఐబీఎం డైరెక్టర్ అమిత్ సింఘీ, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు సీడాక్, సీడాట్, డీఆర్‌డీవో, బార్క్‌తోపాటు దాదాపు 30 క్వాంటమ్ కంప్యూటింగ్ పరికరాల తయారీ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. క్యూబిట్ ఫోర్స్, క్యూబిట్స్, క్వాంటమ్ ఏఐ గ్లోబల్, క్యూపీఐ ఏఐ, ఆటోమియోనిక్స్, తిరుపతి ఐఐటీ ప్రొఫెసర్ సత్యనారాయణ హాజరయ్యారు. మద్రాస్ ఐఐటీ ప్రొఫెసర్ కామకోటి వర్చువల్‌గా పాల్గొన్నారు.

**నిర్దేశించిన లక్ష్యాలు**

బయోఫౌండ్రీ సహా వివిధ స్టార్టప్‌ల సహకారంతో డిజైన్లు, ఆవిష్కరణలు, పరిశోధన. అమరావతి క్వాంటమ్ కంప్యూటర్ పరికరాల ఉత్పత్తికి విస్తృత ప్రయత్నాలు చేయడం. యువతలో క్వాంటమ్ నైపుణ్యాలు పెంపొందించాలి మూడు దశాబ్దాల క్రితం ఐటీని, ఇప్పుడు క్వాంటమ్ కంప్యూటింగ్‌ను ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్‌గా అందిపుచ్చుకుంటున్నామని సీఎం పేర్కొన్నారు. 'క్వాంటమ్ టెక్నాలజీ అందిపుచ్చుకునేలా నిపుణులకు శిక్షణ ఇస్తున్నాం. వైసర్, ఐబీఎం వంటి సంస్థల సహకారంతో యువతకు క్వాంటమ్‌లో నైపుణ్యాలు పెంచుతున్నాం. అవేర్ ద్వారా రియల్ టైమ్ డేటాను సేకరించి, నిర్ణయాలు తీసుకోవాలి. ఏఐ డాక్టర్, ఏఐ ట్యూటర్, ఏఐ అగ్రానమిస్ట్ లాంటి సేవలు పౌరులకు అందించాల్సి ఉంది. ఐబీఎం, టీసీఎస్, ఎల్‌అండ్‌టీ సహకారంతో దేశంలోనే తొలి క్వాంటమ్ కంప్యూటర్ ఏపీలో ఏర్పాటు అవుతోంది. రాజధాని అమరావతిలో క్వాంటమ్ వ్యాలీలో నిర్మిస్తున్న 8 టవర్లలో క్వాంటమ్ కంప్యూటింగ్‌తో పాటు ఆవిష్కరణలు, పరిశోధనలు, స్టార్టప్‌లకూ అవకాశం కల్పిస్తాం. క్వాంటమ్ కంప్యూటర్ హార్డ్‌వేర్‌ను దిగుమతి చేసుకోకుండా.. ఇక్కడే తయారు చేసుకోవాలన్నది లక్ష్యం. క్వాంటమ్ పరికరాలు, టెక్నాలజీ, క్రయోజనిక్స్, ఆల్గరిథమ్స్ ఇలా మనమే తయారు చేసుకుందాం. క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీతో అమరావతి భవిష్యత్తులో అత్యుత్తమ నివాసయోగ్య నగరంగా మారుతుంది. దీనికి అవసరమైన టెక్నాలజీని, భాగస్వామ్యాలను అందించాలని నేషనల్ క్వాంటమ్ మిషన్‌ను కోరుతున్నాం' అని సీఎం పేర్కొన్నారు. దేశంలోనే తొలి ఓపెన్ క్వాంటమ్ కంప్యూటర్ అమరావతిలో ఏప్రిల్ 14 నుంచి అందరికీ అందుబాటులోకి తీసుకురానున్నామని, ఇది విద్యార్థులు, పరిశోధకుల టెస్టింగ్‌కు సిద్ధంగా ఉంటుందని క్యూబిట్ ఫోర్స్ సంస్థ డైరెక్టర్ వెంకట్ సుబ్రమణ్యన్, ఎస్‌ఆర్‌ఎం విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెస్ సతీష్‌కుమార్ సీఎంకు వివరించారు. క్వాంటమ్ ఎకోసిస్టమ్‌కు అనువుగా టెస్ట్‌బెడ్స్, సర్టిఫికేషన్ లాంటివి ఉండాలని సీడాక్ ఈడీ సుదర్శన్ వివరించారు. జాతీయ క్వాంటమ్ మిషన్ లక్ష్యాలను అందిపుచ్చుకోవడంలో ఏపీ అగ్రస్థానంలో ఉందని ఎన్‌క్యూఎం మిషన్ డైరెక్టర్ జేవీబీ రెడ్డి తెలిపారు. క్వాంటమ్ సిమ్యులేటర్స్, బయోసెన్సర్లు, మినరల్ సెన్సర్లు, లేజర్ అప్లికేషన్స్ అమరావతి క్వాంటమ్ వ్యాలీలో అందించేందుకు సిద్ధమని వివిధ క్వాంటమ్ కంప్యూటింగ్ సంస్థలు చెప్పాయి.

# సమ్మిళిత వృద్ధికి ఏపీ ప్రభుత్వ పింఛను పథకం ఒక ఆదర్శ నమూనా

స్వర్ణసాగరం, అమరావతి

ఎన్టీఆర్ భరోసా పింఛను పథకం కింద రాష్ట్రంలోని పింఛనుదారులకు పింఛను మొత్తాన్ని పెంచడంపై మాట్లాడేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు నెల్లూరు జిల్లాలోని వింజమూరు మండలం వింజమూరు స్వర్ణ గ్రామాన్ని సందర్శించనున్నారు. రాష్ట్రంలోని ప్రధాన సంక్షేమ పథకాలలో ఒకటైన ఈ పథకం కింద వృద్ధులు, బలహీన వర్గాల వారందరికీ లబ్ధి చేకూరేలా చూసేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలలో ఇది ఒక భాగం. ఎన్టీఆర్ భరోసా పింఛను పథకం అనేది ఏపీ ప్రభుత్వ ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాలలో ఒకటి. ఇది 28 కేటగిరీలలోని 60 లక్షలకు పైగా లబ్ధిదారులకు, బలహీన వర్గాలకు పెరిగిన నెలవారీ పింఛనులను అందిస్తుంది. ఈ పథకాన్ని సాధారణంగా ఏపీ పింఛను పథకం లేదా పెరిగిన సంక్షేమ పింఛను అని పిలుస్తారు. ఇది ఎన్టీఆర్ భరోసా పింఛను పథకం యాప్ (ఏపీటీఆన్‌లైన్ లిమిటెడ్) ద్వారా నిర్వహించబడుతుంది. ఈ యాప్ ఆధార్ ఆధారంగా సురక్షితమైన నిధుల పంపిణీకి వీలు కల్పిస్తుంది. ఈ పథకం యొక్క ప్రత్యేక లక్షణాలలో ఒకటి, ప్రతి నెలా ఒకటో తేదీన పంచాయతీ కార్యదర్శులు లేదా వాలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే పింఛను పంపిణీ చేయడం. ఇది పింఛనుదారులకు ఎంతో సహాయకారిగా ఉంటుంది, ఎందుకంటే వారిలో చాలామంది వృద్ధులు, ప్రయాణించలేని స్థితిలో ఉంటారు. ఇతర రాష్ట్రాలలో అనుసరిస్తున్నట్లుగా కేవలం వయస్సుపై కాకుండా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పింఛను అర్హత కోసం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారిని పరిగణిస్తారు. దీని ముఖ్య ఉద్దేశం, నిరుపేదలు, ఒంటరి మహిళలతో సహా క్రమమైన ఆదాయం లేని వారికి మద్దతు ఇవ్వడం. చేనేత కార్మికులు, కల్లు గీత కార్మికులు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తులు మరియు 30–35 సంవత్సరాల పైబడిన వయస్సు గల ఒంటరి మహిళలు వంటి నిర్దిష్ట, ప్రత్యేక వర్గాలకు పింఛను అందించబడుతుంది. రాష్ట్రంలోని అర్హులైన ప్రజలకు పింఛను మొత్తాన్ని పెంచడంలో భాగంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని 62,60,364 మంది పింఛనుదారులకు ఏప్రిల్ 1, 2026న పింఛను పంపిణీ చేయడానికి రూ. 2,724.44 కోట్లను విడుదల చేసింది. అదే సమయంలో, ప్రభుత్వం రూ. రాష్ట్రంలోని 7,441 మంది పెన్షనర్లకు అదే తేదీన పంపిణీ చేసేందుకు రూ. 2.98 కోట్ల కొత్త జీవిత భాగస్వామి పెన్షన్లు. జూన్ 2024లో అధికారంలోకి వచ్చినప్పుడు సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి తమ నిబద్ధతను వ్యక్తం చేసిన ఎన్. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం, సమాజంలోని పేద, బలహీన వర్గాల, ముఖ్యంగా వృద్ధులు, బలహీనులు, వితంతువులు, దివ్యాంగుల కష్టాలను తగ్గించి, వారు గౌరవప్రదమైన జీవితాన్ని గడిపేందుకు పెన్షన్ మొత్తాన్ని పెంచడం రాష్ట్రంలో ఒక ప్రధాన సంక్షేమ చర్య అని పేర్కొంది. ఉమ్మడి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం, 2024లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ముఖ్యమంత్రి నాయుడు పెన్షన్ పెంపు ఫైల్‌పై మూడవ అధికారిక ఫైల్‌గా సంతకం చేశారు.

# నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కీలక భేటీ

## హైదరాబాద్‌కు చెందిన సైంటిఫిక్ బృందంతో నియోజకవర్గ అభివృద్ధిపై చర్చలు

స్వర్ణసాగరం, గన్నవరం

నియోజకవర్గాన్ని ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సైంటిఫిక్ బృందం తో ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు ఏపీ ప్రభుత్వ విప్, నియోజకవర్గ శాసనసభ్యుడు యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. నియోజకవర్గ సామాజిక, ఆర్థిక అభివృద్ధికి సంబంధించిన వివిధ ప్రణాళికలపై ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావును హైదరాబాద్ నుండి వచ్చిన సైంటిఫిక్ బృందం విజయవాడలోని కార్యాలయంలో ఎమ్మెల్యే యార్లగడ్డను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సదుపాయాలు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల పరిస్థితిపై సమగ్రంగా చర్చించారు. గ్రామాలు, పట్టణ ప్రాంతాలలో ఎదురవుతున్న సమస్యలను వివరంగా పరిశీలించి, వాటికి శాశ్వత పరిష్కార మార్గాలపై సైంటిఫిక్ బృందం సూచనలు అందించింది. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి మౌలిక



వసతులను మెరుగుపరచడం ద్వారా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించాలనే దిశగా చర్చలు జరిగాయి. ప్రత్యేకంగా బ్రహ్మ లింగం చెరువు అభివృద్ధిపై విస్తృతంగా చర్చించారు. ఈ చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం, ఎకో రిసార్ట్ ఏర్పాటు, నేచర్ టూరిజం ప్రోత్సాహం, సోలార్ ఎనర్జీ వినియోగం ద్వారా స్వయం సమృద్ధిగా మార్చే అంశాలపై బృందం ప్రణాళికలు వివరించింది. స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగేలా, పర్యావరణానికి అనుకూలంగా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. అలాగే నియోజకవర్గంలో అమలు చేయగలిగే ఇతర అభివృద్ధి ప్రాజెక్టులను కూడా గుర్తించి, వాటిని దశల వారీగా అమలు చేస్తామని తెలిపారు. మొదటి దశలో అత్యవసర ప్రాజెక్టులను ఎంపిక చేసి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు, తదుపరి రెండో, మూడో దశల్లో మిగిలిన ప్రణాళికలను కూడా గుర్తించి అమలు చేస్తామని యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే దిశగా ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటామని, సైంటిఫిక్ బృందంతో ప్రణాళికలు రూపొందించి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# మరమ్మతులకు నోచుకోని రాగిమానుపెంట రోడ్డు

బంగారుపాలెం, స్వర్ణసాగరం, మార్చి 31.



చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలంలో గల రాగిమానుపెంట ఆర్ అండ్ బి రోడ్ గత 5 సంవత్సరాలుగా మరమ్మతులకు నోచుకోలేదు. ఈ సమస్యపై మండల జనరల్ బాడీ మీటింగ్ లో అనేక పర్యాయాలు పరిష్కారం కోసం అధికారులు విన్నవించినా అపరిష్కృతం గానే మిగిలిపోయింది. బంగారుపాళ్యం నుంచి గుండ్లకొండ వరకు మాత్రమే దాదాపు 1.5 కిలోమీటర్ దూరం సిమెంట్ రోడ్ వేయగలిగారు. ఇంకా సుమారు 5.5 కిలోమీటర్లు రహదారి చాలా గుంతల మయమై ప్రమాదాలకు తరచు కారణమవుతుంది. అక్కడ ఉన్నటువంటి 5 గ్రామ పంచాయతీలు ప్రజలతోపాటు తమిళనాడు గుడియాతం నుంచి కాణిపాకం వెళ్లే భక్తులు స్కూల్ కి వెళ్లే విద్యార్థులు కానీ చాలా ఇబ్బందులు పడుతున్నారు. దీనిపైన అనేక పర్యాయాలు జనరల్ బాడీ మీటింగ్ లో విన్నవించిన ఈ సమస్య సమస్యగానే మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తూ దీన్ని ఈ ప్రభుత్వమైనా త్వరగా చర్యలు తీసుకుని పరిష్కరించాలని రాగి మాను పెంట సర్పంచి శ్రీహరి మండల జనరల్ బాడీ మీటింగ్ లో మంగళవారం అధికారులకు తెలిపారు. ఎగువ రాగిమానుపెంట దిగువ రాగిమానుపెంట లోని 30 సంవత్సరాల ముందు నిర్మించినటువంటి డ్రింకింగ్ వాటర్ పైప్ లైన్ కూడా పూర్తిగా అస్తవ్యస్తమైనది. త్రాగునీరు సరిగా పంపింగ్ చేయలేకపోతున్న కారణంగా వాటి పరిష్కారానికి నిధులు మంజూరు చేసి త్వరగా పరిష్కరించాలని సర్పంచ్ శ్రీహరి కోరారు. అదే విధంగా గత ఐదు సంవత్సరాలు కాలంలో మా గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరించిన నాయకులు, పత్రికా ప్రతినిధులు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు వారి సిబ్బంది కి తన ధన్యవాదాలు రాగి మానుపెంట సర్పంచ్ శ్రీహరి తెలియజేశారు.

# దక్షిణాదిలో పెరుగుతున్న ఆరోగ్య స్పృహ.. రిటైర్మెంట్ ప్లానింగ్‌లో మాత్రం వెనుకబాటు

స్వర్ణసాగరం, విశాఖపట్నం

దక్షిణ భారతదేశంలో ప్రజలు తమ ఆరోగ్యం పట్ల గతంలో కంటే ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారని, అయితే, ఉద్యోగ విరమణ తర్వాత ఆర్థిక భరోసా కల్పించుకోవడంలో మాత్రం ఇంకా వెనుకంజలోనే ఉన్నారని యాక్సిస్ మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ తాజా నివేదిక వెల్లడించింది. 'ఇండియా రిటైర్మెంట్ ఇండెక్స్ స్టడీ (ఐఆర్ఐఎస్ 5.0)' ప్రకారం.. 2022తో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాల్లో 'ఆరోగ్య సన్నద్ధత సూచిక' 39 నుంచి 43 పాయింట్లకు పెరిగింది. కానీ, ఆర్థిక సన్నద్ధత మాత్రం 47 పాయింట్ల వద్దే స్థిరంగా నిలిచిపోయింది. ముందస్తు రిటైర్మెంట్ ప్లానింగ్ అవసరమని 54 శాతం మంది భావిస్తున్నప్పటికీ, ఆచరణలో మాత్రం జాతీయ సగటు కంటే తక్కువ మంది మాత్రమే పెట్టుబడులు పెడుతున్నట్లు ఈ సర్వే స్పష్టం చేసింది. యాక్సిస్ మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ ప్రపంచంలోనే అగ్రగామి మార్కెటింగ్ డేటా, అనలిటిక్స్ కాంటార్ భాగస్వామ్యంతో నిర్వహించిన తన ప్రతిష్టాత్మక 'ఇండియా రిటైర్మెంట్ ఇండెక్స్ స్టడీ' ఐదో ఎడిషన్ దక్షిణ ప్రాంత నివేదికను విడుదల చేసింది. దక్షిణ భారతదేశంలో మొత్తం ఉద్యోగ విరమణ సన్నద్ధత, ఆర్థిక చర్యలు స్థిరంగా ఉన్నప్పటికీ, ఆరోగ్య సన్నద్ధత, మానసిక దృఢత్వంలో గణనీయమైన మెరుగుదల కనిపిస్తోందని ఈ నివేదిక వెల్లడించింది. ఈ సర్వే ప్రకారం.. దక్షిణ భారతదేశపు రిటైర్మెంట్ ఇండెక్స్ 2022లో 43 పాయింట్లు ఉండగా, 2025 నాటికి 45 పాయింట్లకు చేరుకుంది. ఇది పురోగతిని సూచిస్తున్నప్పటికీ, జాతీయ సగటు వృద్ధి (44 నుంచి 48 పాయింట్లు)తో పోలిస్తే ఈ వేగం తక్కువగా ఉంది. గత ఏడాదితో పోలిస్తే ఆర్థిక సన్నద్ధత సూచిక ఎటువంటి మార్పు లేకుండా 47 పాయింట్ల వద్ద స్థిరంగా కొనసాగుతోంది. భావోద్వేగ లేదా మానసిక సన్నద్ధత సూచిక 58 నుంచి 59 పాయింట్లకు స్వల్పంగా పెరిగింది. అన్నింటికంటే ఎక్కువగా ఆరోగ్య సన్నద్ధత సూచికలో బలమైన వృద్ధి కనిపిస్తోంది. ఇది 39 నుంచి 43 పాయింట్లకు (నాలుగు పాయింట్లు) మెరుగుపడింది.

# రాష్ట్రంలో గూండా రాజ్యం

-మొదటిపేజీ తరువాయి

వైఎస్సార్‌సీపీ నాయకులు మంగళవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్‌ను కలిశారు. ఈ సందర్భంగా దాచేపల్లి మండలం రామాపురానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత ఆకూరి వెంకటరెడ్డిపై టీడీపీ గూండాలు చేసిన హత్యాయత్నం గురించి వైఎస్ జగన్‌కు వివరించారు.

అలాగే చర్లగుడిపాడు గ్రామంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలైన బీసీ సామాజికవర్గానికి(పద్మశాలి) చెందిన కాకుమాను భావనా రిషి, భువనగిరి శ్రీనివాసరావును ఫిబ్రవరిలో టీడీపీ గూండాలు హత్య చేశారని వారి కుటుంబసభ్యులు వాపోయారు. తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. వైఎస్ జగన్ స్పందిస్తూ.. వైఎస్సార్‌సీపీ కేడర్ ఎవరూ భయపడవద్దని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. టీడీపీ గూండాల దాడులు, దౌర్జన్యాలను దీటుగా ఎదుర్కొందామని ధైర్యం చెప్పారు. పార్టీ లీగల్ సెల్ అవసరమైన న్యాయ సహాయం అందిస్తుందని హామీ ఇచ్చారు. వ్యవస్థలను దిగజార్చేలా వ్యవహరిస్తున్న పోలీసుల తీరును వైఎస్ జగన్ తీవ్రంగా తప్పుబట్టారు. వైఎస్ జగన్‌ను కలిసిన వారిలో గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, ఆకూరి వెంకటరెడ్డి, కాకుమాను భావనా రిషి, భువనగిరి శ్రీనివాసరావుల కుటుంబ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు, వేముల చలమయ్య, జంజనం తిరుపతి రావు, సైదయ్య, చెన్నారెడ్డి, షేక్ ఇమాం వలీ తదితరులున్నారు.

**భగవాన్ మహావీర్‌కు జగన్ ఘన నివాళి**

భగవాన్ మహావీర్ జయంతి సందర్భంగా మంగళవారం ఆయన చిత్రపటానికి మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఆర్కే రోజా, వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి ఎస్‌వీ సతీష్ కుమార్‌రెడ్డి, జైన్ వెల్ఫేర్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మనోజ్ కొఠారి, ఏఎస్‌ఆర్ జేఎస్‌టీ సెక్రటరీ కుందన్ గాంధీ, కరస్పాండెంట్ ప్రవీణ్ ఫౌలాముతా, ప్రవీణ్ కుమార్ జైన్, మనోజ్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

**మహావీర్ మార్గం సదా ఆచరణీయం..**

'అహింస, సత్యం, అస్తేయం, బ్రహ్మచర్యం, అపరిగ్రహం.. అనే పంచ మహా వ్రతాలను ప్రజలకు బోధిస్తూ నైతిక జీవనానికి మార్గం చూపిన మహనీయుడు మహావీర్. ఆ మహర్షి చూపిన మార్గం సదా ఆచరణీయం. మంగళవారం జైనుల ఆధ్యాత్మిక గురువు మహావీర్ జయంతి సందర్భంగా అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు' అని వైఎస్ జగన్ 'ఎక్స్'లో పోస్టు చేశారు.

# అమరావతికి అందలం

-మొదటిపేజీ తరువాయి

ఇప్పుడు ఏపీకి 'కొత్త రాజధాని' ఉంటుంది అన్న పదాన్ని మార్చి దాని స్థానంలో 'అమరావతి రాజధాని'గా ఉంటుంది అని చేర్చారు.

విభజన చట్టం బిల్లులో హైదరాబాద్ అంటే 'హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ యాక్ట్ 1955 (హైదరాబాద్ యాక్ట్ నం.2/1956) కింద నోటిఫై చేసిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్' అని నిర్వచనం ఇచ్చినట్లుగానే ఇప్పుడు అమరావతి అంటే 'ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ చట్టం– 2014లోని నిబంధనల ప్రకారం నోటిఫై చేసిన రాజధాని నగర ప్రాంతాలన్నీ కలిపి అమరావతి' అని వివరణ ఇచ్చారు.

తెలంగాణ రాజధానిగా హైదరాబాద్ ఉంటుందని విభజన చట్టంలో చెప్పినట్లుగానే, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి ఉంటుందని ప్రకటించారు.

**ఇదీ ఉద్దేశం**

ఈ బిల్లు తీసుకురావడం వెనుక కారణాలు, ఉద్దేశాలను హోం మంత్రి అమిత్‌షా తాజా బిల్లులో వెల్లడించారు. 'ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం 2014లోని సెక్షన్ 5లో రాష్ట్ర విభజన జరిగిన నాటి నుంచి పదేళ్ల కాలానికి మించకుండా హైదరాబాద్.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు ఉమ్మడి రాజధానిగా ఉంటుంది, ఆ తర్వాత హైదరాబాద్ తెలంగాణ రాజధానిగా, ఆంధ్రప్రదేశ్‌కు కొత్త రాజధాని ఉంటుందని పొందుపరిచారు. ఆ చట్టం అమల్లోకి వచ్చిన అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర పరిశీలన, సంప్రదింపులు, ప్రణాళికల తర్వాత అమరావతిని రాష్ట్రానికి కొత్త రాజధానిగా గుర్తించి నోటిఫై చేసింది. రాష్ట్ర రాజధానిగా అమరావతిని ప్రతిష్ఠాపన చేయాలన్న ఉద్దేశంతో అమరావతి, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధితోపాటు, ముఖ్యమైన పరిపాలన, శాసనపరమైన చర్యలు చేపట్టింది. అమరావతిని కొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ నూతన రాజధానిగా చేరుస్తూ విభజన చట్టంలోని సెక్షన్ 5ని సవరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ 2026 మార్చి 28న తీర్మానం చేసి పంపింది. ఆ తీర్మానాన్ని ఆచరణలోకి తేవడానికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిపై చట్టపరమైన స్పష్టత ఇవ్వడానికి విభజన చట్టంలోని సెక్షన్ 5(2)ని సవరించి ఆంధ్రప్రదేశ్ నూతన రాజధానిగా అమరావతి పేరును చేరుస్తున్నాం. ఇది 2024 జూన్ 2 నుంచి అమల్లోకి వచ్చినట్లుగా పరిగణిస్తాం' అని అమిత్‌షా పేర్కొన్నారు.

**విభజన చట్టానికి మూడో సవరణ**

రాష్ట్ర విభజన చట్టానికి ఇప్పటి వరకు రెండు సవరణలు జరిగాయి. అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లును ఆమోదిస్తే ఇది మూడో సవరణ అవుతుంది. పోలవరం ముంపు మండలాలు ఏడింటిని తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోకి చేరుస్తూ 2014 మే 29న విభజన చట్టంలోని సెక్షన్ 3కి సవరణ చేశారు. ఆ మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేయకపోతే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం సాధ్యం కాదని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పడంతో ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టిన వెంటనే నిర్వహించిన తొలి క్యాబినెట్‌లోనే అందుకు ఆమోదం తెలిపి, ఆర్డినెన్స్ జారీ చేశారు. జులైలో ఆ బిల్లును పార్లమెంటు ఆమోదించింది. 175 అసెంబ్లీ సీట్లున్న ఆంధ్రప్రదేశ్‌లో చట్టపరంగా 58 ఎమ్మెల్సీ స్థానాలు ఉండాల్సినప్పటికీ విభజన చట్టంలో పొరపాటున అది 50గా పడటంతో సెక్షన్ 23ని సవరిస్తూ 2014 డిసెంబర్‌లో విభజన చట్టానికి రెండో సవరణ చేశారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ నూతన రాజధానిగా అమరావతిని చేరుస్తూ మూడోసారి సవరణ చేస్తున్నారు.

# డోర్నకల్ మున్సిపల్ పరిధిలో నో హెల్మెట్ నో ఎంట్రీ



స్వర్ణసాగరం డోర్నకల్ మర్చి 31

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన లో భాగంగా డోర్నకల్ పట్టణ పరిధిలోని రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం 13వ వార్డులో కౌన్సిలర్ యల్లావుల సువర్ణ హరికృష్ణ ఆధ్వర్యంలో డోర్నకల్ ఎస్సై గడ్డం ఉమా పోలీసు బృందం ఇంటింటి సర్వే నిర్వహిస్తూ హెల్మెట్ రాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్ పై అవగాహన కల్పిస్తూ ప్రతి ఇంట్లో వాహనాల నెంబర్లు నమోదు చేసుకున్నారు. ప్రతి ఇల్లు తిరుగుతూ వాహనదారుల ఎట్టి పరిస్థితుల్లో ఏప్రిల్ రెండవ తేదీ నుంచి డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయరాదని అలా ఎవరైనా హెల్మెట్ లేకుండా బయట తిరుగుతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కౌన్సిలర్ సువర్ణ హరికృష్ణ మాట్లాడుతూ త్వరలో 13వ వార్డులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయబోతున్నామని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎలాంటి అసాంఘిక చర్యలకు పాల్పడిన సహించేది లేదని 13వ వార్డ్ పట్టణంలో ఆదర్శ వార్డ్ గా తీర్చి దిద్దడానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణరాజు, వీరన్న, శివ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# “తెలుగుదేశం” “పార్టీలోనే” పాపిరెడ్డిపాలెం అభివృద్ధి




సహకరిస్తున్న ఆల్తూరు
సోమిరెడ్డి కుటుంబీకులు
పాపిరెడ్డి పాలెం గ్రామంలో అభివృద్ధి
పనులు ప్రారంభం
రెవిన్యూ అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేసిన
ఎమ్మెల్యే సోమిరెడ్డి

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మార్చి 31

మండలంలోని పాపిరెడ్డి పాలెం గ్రామం తెలుగుదేశం పార్టీ తోనే ఎంతో పురోగతి సాధించినట్లు సర్వేపల్లి శాసనసభ్యులు సోమి రెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం మండలంలోని పాపిరెడ్డి పాలెం గ్రామంలోరూ 43 లక్షలతోఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన సిసి రోడ్లను ప్రారంభించారు.స్థానిక సర్పంచ్ కదురు వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో నిర్మించినగ్రామ చావళ్లనుప్రారంభించారు.ఈ సం దర్భంగా గ్రామస్తులుస్మశానం రహదారి ఆక్రమణకు గురికావడంతో గ్రామస్తులుతాము పడుతున్న అవస్థలను ముక్తకంఠంతో ఎమ్మెల్యేకు వివరించారు.దీంతో ఎమ్మెల్యే రెవెన్యూ అధికారుల తీరుపై“అగ్గిలంపై గుగ్గిలం” అన్నట్లు మండిపడ్డారుకనీసం నోటీస్ అయినా ఇచ్చారా లేదా అని ప్రశ్నించారు.వెంటనే సంబంధిత ఆక్రమణ వ్యక్తులకు నోటీస్ జారీ చేసి తగిన చర్యలు తీసుకోవాలన్నారుక్రమం తప్పకుండా జీతాలు తీసుకుంటున్న వారు కనీసం గ్రామ సమస్యలపై దృష్టి పెట్టకపోవడం విచారకరమన్నారుఈ సందర్భంగా మాట్లాడుతూ 2014–19పాలనలో గ్రామంలో రూ 2 కోట్ల40 లక్షలతో రహదారులు వాటర్ ట్యాంకులు నిర్మాణం జరిపినట్లు తెలి పారుఆల్తూరు కుటుంబీకులుతమ కుటుంబీకుల సహకారంతో గ్రామాభివృద్ధి ముందుకు సాగుతుందన్నారుశాంతాబయోటిక్స్ అధినేత స్మశానఅభివృద్ధికిరూ10 లక్షలుఇస్తానన్న వాగ్దానాన్ని గుర్తు చేశారు.గిరిజనులను ఆప్యాయంగా పలకరించి వివరాలు అ డిగారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కదురు వెంకటసుబ్బయ్య తో పాటు టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్రపార్టీ అధ్యక్షులు కొణతం రఘుబాబుడి సి చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డివిజయ డైరీ డైరెక్టర్ వరిగొండ చిన్న బాబిరెడ్డికోడూరు చంద్రశేఖర్ రెడ్డి ముత్యాల శ్రీనివాసులురామచంద్రారెడ్డి మధుసూదన్ రెడ్డితిరువల్లూరు రామసుబ్బయ్యమా గుంట రమణారెడ్డినాగేశ్వరరావు ముత్యాల గణేష్తోటపల్లి రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

# మత్స్యకారుల భద్రతకు చర్యలు




-- హైస్పీడ్ బోటుతో సముద్రంలో నిఘా బలోపేతం

తోటపల్లి గూడూరు, మార్చి 31

తోటపల్లి గూడూరు మండలంలోని కోడూరు పంచాయతీ పాతపాలెం గ్రామంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆదేశాల మేరకు మత్స్యకార గ్రామ ప్రజలకు డిప్యూటీ తాసిల్దార్ మరియు ఫిషరీ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మత్స్యకారులకు సముద్రంలో భద్రతా చర్యలు, అక్రమ వేట నివారణ, ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై స్పష్టంగా వివరించారు. సముద్రానికి వెళ్లే ముందు భద్రతా పరికరాలు తప్పనిసరిగా తీసుకోవాలని, వాతావరణ పరిస్థితులు తెలుసుకుని మాత్రమే వేటకు వెళ్లాలని సూచించారు.జిల్లా కలెక్టర్



ప్రత్యేక చొరవతో కాకినాడ హార్బర్ నుంచి 326 హెచ్‌పి సామర్థ్యం గల హైస్పీడ్ బోటును నెల్లూరు జిల్లాకు తీసుకొచ్చిన మత్స్యశాఖ అధికారులు, కృష్ణపట్నం పోర్టు పరిధిలో గస్తీని మరింత కట్టుదిట్టం చేశారు. గంటకు సుమారు 18 కి.మీ. వేగంతో ప్రయాణించే ఈ బోటు ద్వారా తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాల మత్స్యకారుల అక్రమ వేటకు అడ్డుకట్ట వేయనున్నారు. వీడియో రికార్డింగ్ సౌకర్యం గల బైనాక్యూలర్లు, హెవీ ఫోకస్ లైట్లతో సముద్రంలో కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.ప్రస్తుతం మూడు బోట్లతో టాస్క్‌ఫోర్స్ బృందాలు సముద్రతీరంలో పహారా కాస్తూ, ముఖ్యంగా రాత్రి వేళల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నాయి. మత్స్యకారుల భద్రతను మరింత బలోపేతం చేసేందుకు మరో హైస్పీడ్ బోటు కొనుగోలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఫిషరీ శాఖ అధికారి చాంద్ బాషా, డిప్యూటీ తాసిల్దార్ శివయ్య, ఆర్ఐ, ఎఫ్‌డీఓ తదితరులు పాల్గొన్నారు. మత్స్యకారుల సంక్షేమం, భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు.

## అమ్మ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు 500 జతల బట్టలు పంపిణీ.

### పేట రోటరీ క్లబ్ అధ్యక్షులు ఆదవరం నాగురయ్య.



స్వర్ణ సాగరం (నాయుడుపేట) మార్చి31.

తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం,నాయుడుపేట పట్టణంలోని టంగుటూరి ప్రకాశం పంతులు ప్రాధమిక పాఠశాల విద్యార్థులకు అమ్మ ఫౌండేషన్ సహకారంతో నాయుడుపేట రోటరీ క్లబ్ వారి ద్వారా విద్యార్థులకు 500 జతలు బట్టల పంపిణి కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు ఆదవరం నాగురయ్యా మాట్లాడుతూ నాయుడుపేట మండలం చుట్టుపక్కల ప్రాంతాల్లో దాతల సహకారంతో నాయుడుపేట రోటరీ సభ్యుల యొక్క ఐక్యమత్యమైన కృషితో కలిసి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామనీ అన్నారు. మా ప్రధాన అజెండా పేదలకు విద్య, వైద్యం,ఒంటరి మహిళలకు ఆర్థిక అభివృద్ధి అని తెలిపారు. విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ తరగతులకు నిమిత్తం లేకుండా చదువు ఆటపాటలు నందు అన్నిట్లోనూ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్తులకు ఉన్నత చదువులకు ఆర్థిక అభివృద్ధికి చేయుత ఇస్తూ వారికి భవిష్యత్తులో అవసరమైన అనేక ప్రోత్సాహలిస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమములో రోటరీ క్లబ్ అధ్యక్షులు నాగురయ్య కార్యదర్శి సుబ్రహ్మణ్యం రామమోహన్ హరిబాబు,శంకర్ లాల్, చంద్రశేఖర్,యచా శ్రీనివాసులు, పాటశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ మరియు పాటశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## కళత్తూరు యంపీపీ పాఠశాలకు వంట సామాగ్రి వితరణ

### జనసేన పార్టీ సత్యవేడు నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షుడు పీ సురేష్




స్వర్ణసాగరం కె వి బి పురం:

తిరుపతి జిల్లా,సత్యవేడు నియోజకవర్గం కెవీబీపురం మండల పరిధిలోని కళత్తూరు గతంలో రాయలచెరువు ముప్పుకు గురైవడం వల్ల స్కూల్ మిడ్ డే మిల్స్ సామాగ్రిని నష్టం పోవడం జరిగి ంది.మిడ్ డే సిబ్బంది కేవీబీపురం జనసేన పార్టీ మండల అధ్యక్షులు వి థామస్ దృష్టికి తీసుకురావడం జరిగింది, థామస్ సత్యవేడు నియోజకవర్గ ఐటి వింగ్ అధ్యక్షులు పన్నూరు సురేష్ కి చెప్పగా సామాగ్రికి కావలసిన ఆర్థిక సహాయం,మండల అధ్యక్షులు థామస్ ద్వారా స్కూల్ స్టాఫ్ కి సిబ్బంది కి అందించడం జరిగింది మరియు జనసైనికులు బాల సానిటేజర్, డిస్ వాస్ స్కూల్ విద్యార్థులు మరియు టీచర్స్ అందించారు. ఈ కార్యక్రమం లో జనసైనికులు సందీప్, కొమ్మ సతీష్ వి రాజేష్ వి విజయ్ విజయ్ కుమార్ పాపయ్య సిద్దు స్వామివేలు,రాజబాబు,వరయ్య,స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొమ్మలపూడి రైల్వే స్టేషన్ సమీపంలో పట్టాలు తప్పిన గూడ్స్

మనుబోలు, స్వర్ణసాగరం :



మండలంలోని కొమ్మలపూడి రైల్వే స్టేషన్ సమీపంలో మిల్క్ ట్యాంకర్ బోల్తా పడింది. దీనితో పలు రైళ్లకు అంతరాయం కలిగింది. విజయవాడ నుంచి తిరుమలకు పాలతో వెళుతున్న రైల్వే పాల ట్యాంకర్ 152/11బి కిలోమీటర్ వద్ద ఉన్న రైల్వే జంక్షన్ వద్ద గూడ్స్ పట్టాలు తప్పింది. అదుపు తప్పి పాల ట్యాంకర్ బోల్తా పడింది. అప్ లైన్ లో విజయవాడ నుంచి చెన్నై వెళ్తున్న పలు రైళ్లకు అంతరాయం కలిగింది. జీఆర్పి, ఆర్ పి ఎఫ్ పోలీస్ అధికారులు అక్కడకు చేరుకున్నారు. రైల్వే అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలుపెట్టారు.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

## ముప్పాళ్ళ సరస్వతమ్మకు నివాళులర్పించిన మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం.



స్వర్ణ సాగరం (నాయుడుపేట) మార్చి 31.

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట శ్రీ చెంగాలమ్మ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ముప్పాళ్ళ వెంకటేశ్వర రెడ్డి మాతృమూర్తి ముప్పాళ్ళ సరస్వతమ్మకు మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఘన నివాళులు అర్పించారు. సోమవారం సాయంత్రం సరస్వతమ్మ కన్ను మూయడంతో సమాచారం తెలుసుకున్న మాజీ ఎంపీ ఆయన పట్టణంలోని జువ్వలపాలెం రోడ్డులో గల వారి నివాసానికి చేరుకొని ముప్పాళ్ళ సరస్వతమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అలాగే నాయుడుపేట మాజీ ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పలువురు నాయకులు సరస్వతమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు ముప్పాళ్ళ వెంకటేశ్వర రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు..

## సీఎం చంద్రబాబును కలిసిన టిడిపి సీనియర్ నేత బల్లి ముత్యాలయ్య.



స్వర్ణ సాగరం (నాయుడుపేట) మార్చి 31.

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తెలుగుదేశం పార్టీ నాయకులు బల్లి ముత్యాలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం నాయుడుపేట పట్టణ సమీపంలోని బిరదవాడ వద్ద గల టిట్కో గృహ సముదాయాన్ని ప్రారంభించేందుకు విచ్చేసిన సీఎం చంద్రబాబు నాయుడును తెలుగుదేశం పార్టీ నాయకులు బల్లి ముత్యాలయ్య మర్యాదపూర్వకంగా కలిసి ఓ పుష్పాన్ని అందజేసి ఘన స్వాగతం పలికారు.

## సీఎం చంద్రబాబును కలిసిన ట్రినిటీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్స్ సందీప్,,అనుదీప్.



స్వర్ణ సాగరం (నాయుడుపేట) మార్చి 31.

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తెలుగుదేశం పార్టీ నాయకులు, తిరుపతి జిల్లా నాయుడుపేట ట్రీనిటీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ ఆధవరం సందీప్,డాక్టర్ ఆదవరం అనుదీప్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం నాయుడుపేట పట్టణ సమీపంలోని బిరదవాడ వద్ద గల టిడ్కో గృహల సముదాయాన్ని ప్రారంభించేందుకు విచ్చేసిన సీఎం చంద్రబాబు నాయుడును సులూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తో కలిసి టీడీపీ సీనియర్ నాయకులు,తిరుపతి జిల్లా నాయుడుపేట ట్రినిటీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ ఆధవరం సందీప్,డాక్టర్ ఆదవరం అనుదీప్ లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పాగుచ్చాన్ని అందజేసి ఘన స్వాగతం పలికారు.అనంతరం కష్టపడే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని చంద్రబాబు వారికి భరోసా ఇచ్చారు..

# సీఎం చంద్రబాబును కలిసిన టిడిపి నాయకులు ఎన్.నాగరాజు.

## 2వార్డ మాజీ కౌన్సిలర్ నక్కిన బోయిన నాగరాజు..

స్వర్ణ సాగరం (నాయుడుపేట) మార్చి 31.



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ వార్డ్ మెంబర్ నక్కినబోయిన నాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం నాయుడుపేట పట్టణ సమీపంలోని బిరదవాడ వద్ద గల టిడ్కో గృహాల సముదాయాన్ని ప్రారంభించేందుకు విచ్చేసిన సీఎం చంద్రబాబు నాయుడును సులూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తో కలిసి టీడీపీ నాయకులు,మాజీ వార్డు మెంబర్ నక్కినబోయిన నాగరాజు మర్యాదపూర్వకంగా కలిసి ఓ పుష్పగుచ్ఛాన్ని అందజేసి ఘన స్వాగతం పలికారు.అనంతరం కష్టపడే ప్రతి కార్యకర్త అండగా ఉంటానని చంద్రబాబు వారికి భరోసా ఇచ్చారు..

# సీఎం చంద్రబాబును కలిసిన ట్రినిటీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్స్ సందీప్,,అనుదీప్.

స్వర్ణ సాగరం (నాయుడుపేట) మార్చి 31.



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తెలుగుదేశం పార్టీ నాయకులు, తిరుపతి జిల్లా నాయుడుపేట యువ నాయకుడు కంట్లం లక్ష్మయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం నాయుడుపేట పట్టణ సమీపంలోని బిరదవాడ వద్ద గల టిడ్కో గృహల సముదాయాన్ని ప్రారంభించేందుకు విచ్చేసిన సీఎం చంద్రబాబు నాయుడును సులూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తో కలిసి టీడీపీ యువ నేత కంట్లాం లక్ష్మయ్య మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి ఘన స్వాగతం పలికారు.అనంతరం కష్టపడే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని చంద్రబాబు వారికి భరోసా ఇచ్చారు..

# సీఎం చంద్రబాబును కలిసిన పేట టిడిపి పట్టణ అధ్యక్షులు 786 షేక్.రఫీ.

స్వర్ణ సాగరం (నాయుడుపేట) మార్చి 31.



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడును తెలుగుదేశం పార్టీ నాయకులు, నాయుడుపేట టిడిపి ప ట్టణ అధ్యక్షులు 786 షేక్.రఫీ మ ర్యాదపూర్వకంగా కలిశారు. సోమ వారం నాయుడుపేట పట్టణ సమీ పంలోని బిరదవాడ వద్ద గల టిడ్కో గృహల సము దాయాన్ని ప్రారం భించేందుకు విచ్చేసిన సీఎం చం ద్రబాబు నాయుడును సులూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తో కలిసి టీడీపీ నాయకులు, నాయుడు పేట టిడిపి పట్టణ అధ్యక్షులు,786 షేక్.రఫీ మర్యాదపూర్వకంగా కలిసి ఓ పుష్పగుచ్ఛాన్ని అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం కష్టపడే ప్రతి కార్యకర్త అండగా ఉంటానని చంద్రబాబు వారికి భరోసా ఇచ్చారు..

# సీఎం చంద్రబాబును కలిసిన టిడిపి నాయకులు పోట్లపూడి రాజేష్.

స్వర్ణ సాగరం (నాయుడుపేట) మార్చి 31.



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చ ంద్రబాబు నాయుడును తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్ జె జువెలరీ అధినేత పోట్లపూడి రాజేష్ మ ర్యాదపూర్వకంగా కలిశారు. సో మవారం నాయుడుపేట పట్టణ స మీపంలోని బిరదవాడ వద్ద గల టి డ్కో గృహల సముదాయాన్ని ప్రారంబి ంచేందుకు విచ్చేసిన సీఎం చంద్రబా బు నాయుడును సులూరుపేట ఎ మ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తో కలిసి టిడిపి నేత ఎస్.జె జువెలరీ అధినేత పొట్లపూడి రాజేష్ మర్యాదపూర్వకంగా కలిసి ఓ పుష్పగుచ్ఛాన్ని అందజేసి ఘన స్వాగతం పలికారు.అనంతరం కష్టపడే ప్రతి కార్యకర్త అండగా ఉంటానని చంద్రబాబు వారికి భరోసా ఇచ్చారు..

# క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడితే కఠిన చర్యలు

## - ఎస్ఐ శివరాకేష్



మనుబోలు, స్వర్ణసాగరం : క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శివరాకేష్ హెచ్చరించారు. ఆయన మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో మాట్లాడారు. ఐపీఎల్ సీజన్లో ఆన్లైన్ బెట్టింగ్లకు పాల్పడి అప్పుల పాలై ఇబ్బంది పడతారని అలా కాకుండా వాటి జోలికి పోరాదని హెచ్చరించారు. వేసవికాలంలో పిల్లలు ఆటవిడుపు కోసం సముద్రాలు నదులు చెరువుల్లో ఈత కొట్టేందుకు వెళుతుంటారని దీనివల్ల అక్కడ పరిస్థితులు తెలియక ప్రమాదాల బారిన పడి ప్రాణాలు పోగొట్టుకుంటారని హెచ్చరించారు. మైనర్స్ కి మోటార్ బైకులు ఇవ్వరాదని, ఏదైనా ప్రమాదాలు జరిగినప్పుడు తల్లిదండ్రులు బాధ్యత వహించాలన్నారు. ఇటీవల నెల్లూరులో ప్రమాదంలో తల్లిదండ్రులపై కేసు నమోదు పరిచారని ఆయన గుర్తు చేశారు. ఆడపిల్లలు ఇన్ స్టాగ్రామ్, ఫేస్ బుక్ లాంటి సోషల్ మీడియాలో గుర్తుతెలియని మగ పిల్లలతో చాట్ చేయడం వారి మాయమాటలకు మోసపోవడం జరుగుతుందని తల్లిదండ్రులు ఆడపిల్లలపై నిఘా వేసి సోషల్ మీడియా ఏమి వాడుతున్నారో తెలుసుకోవాలన్నారు. ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే తనకు సమాచారం ఇవ్వాలన్నారు

# సీఎం చంద్రబాబును కలిసిన టిడిపి సీనియర్ నాయకులు దార్ల రాజేంద్ర.

## సీఎంకు అర్జీ అందజేసి తన బాధలను చెప్పుకున్న దార్ల రాజేంద్ర!!.

స్వర్ణ సాగరం (నాయుడుపేట) మార్చి 31.

కూటమి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దార్ల రాజేంద్ర మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

సోమవారం నాయుడుపేట పట్టణ సమీపంలోని బిరదదవాడ వద్దగల టిట్కో గృహాలను ప్రారంభించి లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చేందుకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఘన స్వాగతం పలికారు.అనంతరం ముఖ్యమంత్రికి అర్జీ ద్వారా కొన్ని విషయాలను తెలియజేసారు.ఈ సందర్భంగా గత వైసిపి ఐదేళ్ల పాలనలో నా మీద మాజీ ఎమ్మెల్యే కిలివేటి



సంజీవయ్య 12 కేసులు,రౌడీషీట్ కూడా నామీద నమోదు చేయించారనినామీద అన్ని కేసులు వున్న కూడా నేను భయపడ లేదనీ నా కన్నతల్లి ఎంతో నాటిడిపి జెండా కూడా అంతే అని ఎన్నో ఏళ్ల నుండి పార్టీ కోసం కష్టపడుతూ వస్తున్నాని ముఖ్యమంత్రికి తెలియజేశారు.ఇప్పుడు మన టిడిపి ప్రభుత్వం రావడంతో నాపై ఉన్న 12 కేసులు,రౌడీషీట్ కేసు అన్నిటిని కూడా పరిష్కారం చూపాలని ఫ్యూచర్లో "నాకు నా కుటుంబ సభ్యులకు" ఇబ్బంది పడే రోజులు వస్తాయని అందుకోసం ఈ కేసులు నుండి నన్ను నా కుటుంబ సభ్యులను తొలగించాలని ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును వేడుకున్నారు.

# దళితుల హక్కుల పరిరక్షణే సివిల్ రైట్స్ డే లక్ష్యం

## తాహసిల్దార్ ఉదయ్ సంతోష్

కోట స్వర్ణ సాగరం మార్చి 31

చిత్తూరు జిల్లా వి కోట మండలం లోభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల మేరకు దళితుల హక్కులను పరిరక్షించడమే లక్ష్యంగా సివిల్ రైట్స్ డేను నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ ఉదయ్ సంతోష్ తెలిపారు. మండల పరిధిలోని బైసుకుప్పం గ్రామంలో మంగళవారం సివిల్ రైట్స్ డే ను నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు ప్రభుత్వం దళితుల ఆర్థిక అభివృద్ధితో పాటు సామాజికపరంగా వారిని ఉన్నత స్థితికి చేర్చేందుకు చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల ను ప్రజలకు వివరించారు. గ్రామంలో ని దళిత కుటుంబాలకు మురుగునీటి కాలువలు నిర్మాణం విద్యుత్ స్తంభాలు



ఏర్పాటుతో పాటు దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న పక్కా గృహాల నిర్మాణాన్ని త్వరితగతిన చేపట్టాలని అర్హులైన వారికి ఇంటి స్థలాలు మంజూరు చేయాలని అధికారులకు విన్నవించారు. పెరిగిన జనాభా అనుగుణంగా దళితులకు స్మశాన వాటిక కోసం భూమిని కేటాయించాలని తాసిల్దార్ ను కోరగా వెంటనే స్థల పరిశీలన చేయాలని వీఆర్వోను ఆదేశించారు. గ్రామంలో దళితుల కోసం కమ్యూనిటీ భవనం నిర్మించాలని అధికారుల దృష్టికి దళిత నేతలు తీసుకొచ్చారు. దళితుల వ్యవసాయ భూములు, స్మశానవాటికలకు వెళ్లే దారులను అడ్డగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న భూముల రీ సర్వేలో భాగంగా అర్హులైన దళిత కుటుంబాలకు ఏవైనా భూ సమస్యలు ఉంటే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా దళితుల అనుభవంలో ఉన్న ప్రభుత్వ సాగుభూములకు భూ పంపిణీ కింద పట్టాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ మోహన్ రెడ్డి, వీఆర్వో నారాయణ, వివిధ శాఖల అధికారులు, దళిత సంఘాల నేతలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఓటర్లు జాబిత "ప్రత్యేక సమగ్ర సర్వే" కోసం జిల్లా స్థాయి కార్యశాల..!

## ఓటర్లు జాబితా తప్పుల సవరణలో బీజేపీ కార్యకర్తలు.

## రేపటి నుంచే ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో ఓటర్ల జాబితా పరిశీలన.

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి.

## -రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్.

స్వర్ణ సాగరం (నాయుడుపేట) మార్చి 31.

నాయుడుపేట పట్టణంలోని శ్రీకాళహస్తి రోడ్డులో శ్రీనివాస ఫంక్షన్ హాల్ నందు సోమవారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) తిరుపతి జిల్లా కార్యశాలను అత్యంత వైభవంగా జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ అధ్యక్షతన విజయవంతంగా



నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణలో పారదర్శకతను పెంపొందించే దిశగా క్షేత్రస్థాయిలో బీజేపీ కార్యకర్తలను "బీ ఎల్ ఓ.లుగా మరియు బీ ఎల్ ఏ".లుగా నియమించుకుని అధికారులను సమన్వయం చేసుకుంటూ తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించడంపై నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అలాగే 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయించే బాధ్యతను కూడా బీజేపీ కార్యకర్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా నేతలను కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు మట్టా ప్రసాద్,సన్నారెడ్డి దయాకర్ రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా



ఆనంద్,మాజీ పార్లమెంట్ సభ్యులు వరప్రసాద్,రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్,తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రప్ప,జిల్లా ప్రధాన కార్యదర్శిలు బీడి బాలాజీ, కె. నరేష్,మునికృష్ణయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా మోర్చా అధ్యక్షులు కునాటి నాగరాజు, ప్రజ్ఞాశ్రీ, జీపా లెం తేజోవతి, జిల్లా అధికార ప్రతినిధి కొండేటి గోపాల్, రాష్ట్ర కార్యవర్గ మాజీ సభ్యులు కంద్రిగ ఉమా, కుప్ప ప్రసాద్, మండల అధ్యక్షులు ఆర్. హరీష్ రెడ్డి, పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, వేదం కృష్ణయ్య, బాగీత్ వెంకటేష్, తిరుమలశెట్టి నరేష్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనారు.

# బి 4 కార్యక్రమంలో ఉత్తమ సేవలు అందించిన రాష్ట్రస్థాయి అవార్డు పొందున రోప్స్ సంస్థ వ్యవస్థాపకులు ధనశేఖర్

బంగారుపాలెం.స్వర్ణసాగరం.మార్చి 31



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలానికి చెందిన రోప్స్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ ధనశేఖర్ బంగారుపాలెం మండలంలో వెనకబడిన తరగతుల ఆర్థిక అభివృద్ధి మరియు విద్యార్థిని విద్యార్థులు చదువుల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారి జీవన ప్రమాణాలు విద్యాభివృద్ధికి ఎనలేని సేవలను అందించినందుకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి 4 కార్యక్రమంలో ఉత్తమ సేవలందించినందుకు రాష్ట్ర స్థాయి అవార్డు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా దుశ్శాలవతో సత్కరించి మెమెంటో ను అందజేశారు రోప్స్ సంస్థ అధినేత ధనశేఖర్ ఈ అవార్డును అందుకున్నందుకు మండలంలోని ప్రజలు ఆయనకు అభినందనలు తెలిపారు

# సీఎం చంద్రబాబును కలిసిన టిడిపి సినియర్ నేత శిరసనంబేటి విజయభాస్కర్ ర్రెడ్డి.

స్వర్ణ సాగరం (నాయుడుపేట) మార్చి 31.



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ఎ ఎం సి చైర్మన్ శిరసనంబేటీ విజయభాస్కర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం నాయుడుపేట పట్టణ సమీపంలోని బిరదవాడ వద్ద గల టిట్కో గృహ సముదాయాల ప్రారంభోత్సవం అనంతరం జరిగిన నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు నాయుడును తెలుగుదేశం సీనియర్ నాయకులు,మాజీ ఎ ఎం సిచైర్మన్ శిరసనం భేటీ విజయభాస్కర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఓటర్లు జాబిత "ప్రత్యేక సమగ్ర సర్వే" కోసం జిల్లా స్థాయి కార్యశాల..!

## ఓటర్లు జాబితా తప్పుల సవరణలో బీజేపీ కార్యకర్తలు.

## పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త సంసిద్ధం గా ఉండాలి.

## -రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి.

స్వర్ణ సాగరం (నాయుడుపేట) మార్చి 31.





నాయుడుపేట పట్టణంలోని శ్రీకాళహస్తి రోడ్డులో శ్రీనివాస ఫంక్షన్ హాల్ నందు సోమవారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) తిరుపతి జిల్లా కార్యశాలను అత్యంత వైభవంగా జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ అధ్యక్షతన విజయవంతంగా నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయకర్ రెడ్డి మాట్లాడుతూ... త్వరలో జరగనున్న ఎన్నికలు మరియు పార్టీ నీ ఎలా బలోపేతం చేయాలి మరియు రాయబో కార్యక్రమాల గురించి పెంపొందించే దిశగా క్షేత్రస్థాయిలో బీజేపీ కార్యకర్తలను " నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అలాగే 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయించే బాధ్యతను కూడా బీజేపీ కార్యకర్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా నేతలను కార్యకర్త లను కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు మట్టా ప్రసాద్,రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్,మాజీ పార్లమెంట్ సభ్యులు వరప్రసాద్,రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్,తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రప్ప,జిల్లా ప్రధాన కార్యదర్శిలు బీడి బాలాజీ, కె. నరేష్,మునికృష్ణయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా మోర్చా అధ్యక్షులు కునాటి నాగరాజు, ప్రజ్ఞాశ్రీ, జీపాలెం తేజోవతి, జిల్లా అధికార ప్రతినిధి కొండేటి గోపాల్, రాష్ట్ర కార్యవర్గ మాజీ సభ్యులు కంద్రిగ ఉమా, కుప్ప ప్రసాద్, మండల అధ్యక్షులు ఆర్. హరీష్ రెడ్డి, పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, వేదం కృష్ణయ్య, బాగీత్ వెంకటేష్, తిరుమలశెట్టి నరేష్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనారు.

# పంచాయతీ మన కుటుంబం: కడివేటి చంద్రశేఖర్ రెడ్డి

## - పదవి కాలం ముగించిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు ఘనంగా సన్మానం

మనుబోలు, స్వర్ణసాగరం :

మాజీ మంత్రి జిల్లా వైకాపా అధ్యక్షులుకాకాణి గోవర్ధన్ రెడ్డి ఆశీస్సులులతో రెండు దాపాలు పంచాయితీ పరిపాలన చేసిన సర్పంచ్ వార్డు మెంబర్లకు వైకాపా మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరిగోపాల్ రెడ్డి ధన్యవాదాలు చెప్పారు. స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణలో మంగళవారం సాయంత్రం పదవీకాలం ముగిసిన పంచాయతీ సర్పంచ్ వార్డు మెంబర్లకు జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఏప్రిల్ 2 తో పంచాయితీ పదవి కాలం ముగిస్తున్న సంగతి తెలిసిందే. సర్పంచ్ కంచి పద్మమ్మ రెండు దపాలు సర్పంచ్ గా బాధ్యతలు నెరవేర్పించి గ్రామంలో వివాదాల్లేకుండా మంచి పరిపాలన అందించారని కితాబునిచ్చారు. అలాగే వార్డు నెంబర్లు సైతం వివాదాలకు తావు లేకుండా పరిపాలన చేశారని అభినందించారు. అదే సమయంలో ఉప సర్పంచ్ కడువేటి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పంచాయతీ ఐదు సంవత్సరాలు పదవి కాలంలో గ్రామంలో ఎంతో అభివృద్ధి పనులు జరిగాయని చెప్పారు.మా ఆరాధ్య దైవం ప్రియతమ నాయకులు మంత్రిగా ఉన్న సమయంలో గ్రామానికి ఎంతో నిధులు మంజూరు చేసి అనేక సిమెంట్ రోడ్లు



సైడు కాలువలు అభివృద్ధి పనులు మంజూరు చేసిన కాకాణి గోవర్ధన్ రెడ్డిని బతికున్నంత కాలం మర్చిపోలేము అని ఉపసర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి సభలో ప్రకటించారు. కేవలం ఆయన వల్లనే మనుబోలు పంచాయతీ అనేక అభివృద్ధి పనులు జరిగాయని చెప్పారు.టౌన్ అధ్యక్షులు ముంగర రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాలపాటు వైకాపా ప్రభుత్వంలో పంచాయతీలో పరిపాలన చేసిన వార్డు మెంబర్లు సర్పంచ్ ఉప సర్పంచ్ కు ధన్యవాదాలు చెప్పారు ఈ సమావేశంలోవైకాపా నేత బొమ్మిరెడ్డి మధు రెడ్డి.మాజీ జడ్పిటిసి దాసరి భాస్కర్ గౌడ్ వార్డు మెంబర్లు చల్లనవకోటి దాసరి మహేంద్ర వర్మ మాట్లాడారు. సర్పంచ్ కంచె పద్మమ్మ మాట్లాడుతూ పది సంవత్సరాలు నన్ను ఆదరించిన గ్రామస్తులకు వార్డ్ మెంబర్లకు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. ఈ సందర్భంగా వార్డ్ మెంబర్లు శాలువ కప్పి పూలమాలవేసి సన్మానం చేసి మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శ్రీహరి సచివాలయ సెక్రెటరీ. వార్డు మెంబర్లు రాయి మంజుల. ఆదిలక్ష్మి. కుడుములవెంకట రమణయ్య.పి రమేష్ దాసరి మహేంద్ర వర్మ. పరిమళ ఆదిలక్ష్మి టి వెంకటేశ్వర్లు బి రేణుక చలగల దశయ్య చల్లా శ్రీనివాసులును సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దువ్వూరు రాజేశ్వరి, వైకాపానేత దువ్వూరు సుధాకర్ రెడ్డి. దువ్వూరు సుబ్బారెడ్డి. బొమ్మిరెడ్డి భాస్కర్ రెడ్డి. వెంకట రమణారెడ్డి.కంచి మణి పరిమళ బుజిగేంద్ర పరిమళ శివరాం. చప్పరం శేషయ్య. కాంద్ర నాగమణి. తుపాకుల గిరి.చల్లా నవకోటి. టైలర్ కిషోర్.మధు. తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ మరియు గల్లా రామచంద్ర నాయుడు





ఐరాల, స్వర్ణ సాగరం మార్చి 31

ఐరాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలను మం గళవారం చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సందర్శించారు. వారితో పాటు అమర్ రాజా ఫౌండర్ చైర్మన్ గల్లా రా మచంద్ర నాయుడు కార్యక్రమంలో పాల్గొన్నా రు పాఠశాలలో పూ ర్వ విద్యార్థుల సంఘం (ఓ ఎస్ ఏ ఐ) ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన ఆయన సంఘ సభ్యులను అభినందించారు. అమర్ రాజా ఫౌండేషన్ ద్వారా కోటి 80 లక్షల రూపాయలతో రూపొందుతున్న వంటగది, భోజనశాల మరియు ప్రధాన రహదారి వరకు నిర్మిస్తున్న రోడ్డు మొదలైన అభివృద్ధి పనులు చేపట్టడం పట్ల గల్లా రామచంద్ర నాయుడు ని అభినందించారు. పూర్వ విద్యార్థుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కేశవ మందడి సుమారు పది లక్షల తో నిర్మిస్తున్న స్టేజిని పరిశీలించారు. ప్రధానోపాధ్యాయుల అభ్యర్థన మేరకు పాఠశాలలో మూడేళ్లుగా అసంపూర్తిగా ఉన్న మూడు గదుల భవనాన్ని పూర్తి చేయుటకు అంగీకరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు పూర్వ వైభవం తీసుకొచ్చేలా స్కిన్ డెవలప్మెంట్, ఇంగ్లీష్ స్పీకింగ్ కోర్స్ లాంటివి ప్రోత్సహిస్తామన్నారు. గల్లా రామచంద్ర నాయుడు మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాలలో తమ సంస్థ ద్వారా అభివృద్ధి పనులు చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. కట్టకిందపల్లెకు చెందిన ఎం త్యాగరాజులు నాయుడు తన వంతు విరాళంగా 50వేల రూపాయలను కలెక్టర్ సమక్షంలో ప్రకటించారు. అనంతరం కంచంవారి ఇండ్లు స్కూల్ సందర్శించి వసతులను ప్రధానోపాధ్యాయురాలని అడిగి తెలుసుకున్నారు, గ్రామస్తులు స్కూలుకి రావడానికి పిల్లలకు వంక దాటుకుని రావాలని ఇబ్బందిగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రవికుమార్ , సర్వ శిక్ష అభియాన్ పీడీ వెంకటరమణ , ఐరాల తాసిల్దార్ లోకేశ్వరి, ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసుదేవన్ మరియు ఉపాధ్యాయ బృందం, ఐరాల సర్పంచ్ బద్రీనాథ్, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు సీతాపతి నాయుడు , ఉపాధ్యక్షులు ఎ.వి. రాజేష్, కోశాధికారి రమేష్ బాబు, ఎస్ఎంసి చైర్మన్ మహబూబ్ బాషా, కాలేజీ కమిటీ చైర్మన్ మన్యం శివ, సహకార్యదర్శి కిషోర్, సభ్యులు బీసీ సుబ్రహ్మణ్యం యాదవ్, భాస్కర్ రెడ్డి, హరినాథ్ గుప్త, సుకుమార్, మరియు సచివాలయ సిబ్బంది మండలంలోని అధికారులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పంచాయతీరాజ్ వ్యవస్థకు దేశవ్యాప్తంగా నెంబర్ వన్ స్థానం

ఐరాల , స్వర్ణ సాగరం మార్చి 31



ఐరాల మండలం, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పంచాయతీరాజ్ వ్యవస్థకు దేశవ్యాప్తంగా నంబర్ 1 స్థానం రావడం ఆనందదాయకంఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య తెలిపారు.ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ వ్యవస్థ దేశవ్యాప్తంగా ర్యాంకింగ్స్‌లో 24వ స్థానంనుంచి 1వ స్థానానికి ఎదగడం రాష్ట్రానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారుపంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలు ఈ విజయానికి దోహదపడ్డాయని తెలిపారు. ముఖ్యంగా, 10,000 మందికి పైగా ఉద్యోగులకు ప్రమోషన్లు ఇవ్వడం, గ్రామ పంచాయతీలకు స్వయం స్వాతంత్ర్యం కల్పించడం వంటి చర్యలు వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చాయని వివరించారు. అదేవిధంగా, ఒక్క రోజులో 13,326 గ్రామ సభలు నిర్వహించడం ప్రపంచ రికార్డుగా నిలిచిందని, గ్రామ స్థాయిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచే దిశగా ఇది కీలక అడుగని చెప్పారు. గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, మౌలిక సదుపాయాల వేగవంతమైన అమలు వల్ల గ్రామీణ అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తోందన్నారు.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృఢమైన నాయకత్వంలో ఈ మార్పులు సాధ్యమయ్యాయని, ఇది కేవలం ర్యాంక్ మార్పు మాత్రమే కాకుండా గ్రామాల్లో నిజమైన మార్పు, పారదర్శక పాలన, ప్రజల పాలన, అభివృద్ధి వేగం పెరిగిన దానికి నిదర్శనమని ఏపీ శివయ్య స్పష్టం చేశారు.

## వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన షైక్ సుమైర్,సుహైల్.



కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 31

వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ని తాడేపల్లిగూడెంలో మంగళవారం కనిగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ కుమారులు షైక్ సుమైర్ (అడ్వకేట్ )సుహైల్ పుష్ప గుత్యంతో మర్యాద పూర్వకంగా కలిశారు.

# విద్యార్థులకు ఉచితంగా టూత్‌పేస్ట్, బ్రష్‌ల పంపిణీ



ఏర్పేడు స్వర్ణసాగరం మార్చ్ 31

ఏర్పేడు మండలం కోబాక గ్రామంలోని ఫౌండేషన్ స్కూల్‌లో విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతను ప్రోత్సహించే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులందరికీ దంత ధావన కోసం టూత్‌పేస్ట్ మరియు బ్రష్‌లను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ పంపిణీ కార్యక్రమాన్ని ఎ.ఆర్.పీ (ూాంంశీఎఱఫఱశీఅ టశీతీ =బతీఖశ్రీ ౣాశీశీతీ) స్వచ్ఛంద సేవా సంస్థ సెక్రటరీ ధర్మారెడ్డి మోహన్ రెడ్డి గారు నిర్వహించారు.విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సేవా కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. స్వరూప రాణి గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ఎంతో అవసరమని సూచించారు.ప్రతిరోజూ స్నానం చేయడం, శుభ్రమైన బట్టలు ధరించడం, పౌష్టికాహారం తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమని వివరించారు."వ్యక్తిగత పరిశుభ్రతే ఆరోగ్యానికి శ్రీరామరక్ష" అని విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించారు.అలాగే ప్రతిరోజూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవుతూ బాగా చదువుకుని ఉన్నత స్థితికి ఎదగాలని సూచించారు.దంత ధావన చేయు సరైన పద్ధతులను ప్రధానోపాధ్యాయురాలు స్వరూప రాణి గారు విద్యార్థులకు చక్కగా వివరించారు.ఈ కార్యక్రమాన్ని అభినందించిన ప్రధానోపాధ్యాయురాలు, సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.విద్యార్థులు కూడా ఆనందంగా పాల్గొని సేవా కార్యక్రమాన్ని అభినందించారు.

## కాణిపాక స్వామివారి నిత్య అన్నదానం కి విరాళం

కాణిపాకం, స్వర్ణ సాగరం మార్చి 31



వినాయక స్వామి వారి నిత్య అన్నదానం కి విరాళం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం నందు నిర్వహిస్తున్న నిత్య అన్నదానం ట్రస్ట్ కి విరాళం1,01,116 రూపాయలు, దాత శ్రీనివాసరావు, హిమబిందు, విజయవాడ, వాస్తవ్యులు, వీరికి ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లు చేసి అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులచే ఆశీర్వాదం అందజేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## పాలకమండలి సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఎల్‌ఏ మురళీమోహన్





కాణిపాకం, స్వర్ణ సాగరం మార్చి 31

కాణిపాకం దేవస్థానం సమావేశం మందిరం నందు పలు అంశాలపై సమావే. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం కార్యనిర్వహణధికారి కార్యాలయం మీటింగ్ హాలు నందు మంగళవారం పాలకమండలి సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ అధ్యక్షత వహించిన దేవస్థానం చైర్మన్ మణి నాయుడు , దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ మొదటిగా బంగారు రథం రథచక్రాలు ఎత్తు పెంచడానికి చర్చించి ఆమోదం తెలపడం జరిగింది, తరువాత దళిత సత్రం అంశంపై చర్చించి రెండు మరగధంభిక కళ్యాణమండపం నందు రెండు మండపాలను మరియు 50 లక్షల రూపాయలు, మరియు 10 లక్షల రూపాయలు, మరమ్మతులకు ఇచ్చే విధంగా బోర్డ్ తీర్మానం చేయడం జరిగింది, 2026- 27 సంవత్సరం వార్షిక టెండర్లు ఆమోదించడానికి చర్చించడం జరిగింది, ఇంకా వివిధ ముఖ్య అంశాలపై సుదీర్ఘ చర్చలు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డ్ సభ్యులు నాగరాజు నాయుడు, చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, నరేష్, శివ ప్రసాద్, సుబ్రహ్మణ్యం రెడ్డి, సతీష్, చంద్రకళ, అనసూయ, వసంత, సునీత, సంధ్యారాణి, డీఈఓ సాగర్ బాబు, ఈ.ఈ వెంకటనారాయణ, ఏఈఓ లు ప్రసాద్, ఎస్వీ కృష్ణారెడ్డి, హరి మాధవరెడ్డి, ధనంజయ, సిఎఫ్ఓ నాగేశ్వరరావు, సూపర్డెంట్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అందిన ఫలితము

స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ



రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు కలిసి మండలంలోని జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు వివరించి కావలసిన అభివృద్ధి కార్యక్రమాలు గురించి అర్జీ సమర్పించినట్లు టిడిపి మండల అధ్యక్షుడు సుధాకర్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో వ్యవసాయ దిగుబడులు ఎకరానికి నాలుబై బస్తాల నుంచి 50 బస్తాలు వచ్చిందని అదేవిధంగా రేటు బాగా ఉన్న కారణంగా రైతుకు 80,000 రూపాయల నుంచి లక్ష రూపాయలు దాకా ఎకరంకు వచ్చిందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అదేవిధంగా గత పది రోజులుగా రోజులుగా వ్యాపారులు ఒక బస్తాకు 150 నుంచి 200 రూపాయల తగ్గింపు చేసి కొనుగోలు చేస్తున్నారని సీఎం దృష్టికి తీసుకెళ్లడం జరిగినది. స్పందించిన ముఖ్యమంత్రి అభినందించి మీరు చెప్పిన విషయాలన్నీ తెలుసుకుని తప్పకుండా రైతులకు మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు జరిగే విధంగా చేయూతనిస్తామని తెలిపారు..

## పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయురాలికి ఘన సన్మాన.



ఏర్పేడు స్వర్ణ సాగరం మార్చ్ 31

ఏర్పేడు మండలం మేర్లపాక ఫౌండేషన్ పాఠశాలలో దీర్ఘకాలంగా సేవలందించిన శ్రీమతి కె.వి. అనురాధ మేడమ్ ఈరోజు పదవీ విరమణ పొందారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఆమెకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఏర్పేడు మండల ఉపాధ్యాయ బృందం కలిసి ఆమెకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఉపాధ్యాయులు మాట్లాడుతూ అనురాధ మేడమ్ సేవలు విద్యారంగానికి ఎంతో మేలుచేశాయని కొనియా డారు.విద్యార్థుల అభివృద్ధి కోసం ఆమె చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని పేర్కొన్నారు.ఆమె బోధనా విధానం, క్రమశిక్షణ, సేవాభావం ప్రతి ఉపాధ్యాయునికి ఆదర్శమని అన్నారు.జ=మీ సభ్యులు మునీశ్వర్, వెంకట ముని ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేకంగా సన్మానించారు.సహచర ఉపాధ్యాయులు ఆమెతో కలిసి పనిచేసిన అనుభవాలను స్మరించుకున్నారు.పాఠశాల అభివృద్ధికి ఆమె చేసిన సేవలను ప్రశంసించారు.ఈ సందర్భంగా అనురాధ మేడమ్ మాట్లాడుతూ తన సేవా కాలంలో సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.పదవీ విరమణ అనంతరం కూడా విద్యా సేవలో కొనసాగాలని సంకల్పం వ్యక్తం చేశారు.చివరగా అందరూ కలిసి ఆమెకు ఆరోగ్యం, ఆనందం కలగాలని ఆకాంక్షిస్తూ పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.

# సర్వ సభ సమావేశానికి డుమ్మా కొట్టిన వివిధ శాఖ అధికారులు



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం. మార్చి 31

బంగారుపాలెం మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం లో జరిగిన సర్వసభ సమావేశానికి వివిధ మండల శాఖ అధికారులు డుమ్మా కొట్టారు మంగళవారం ఉదయం 11 గంటలకు సర్వసభ సమావేశం ఎంపీపీ అమరావతి. అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రెవెన్యూ అధికారులు. హౌసింగ్ అధికారులు డుమ్మా కొట్టారు.రెవిన్యూ,హౌసింగ్ కు సంబంధించిన విషయాలను సర్పంచులు ఎంపీటీసీలు అడగగా అధికారులు సమావేశానికి రాకపోవడంతో ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు సభ్యులు సమావేశంలో వ్యవసాయ శాఖ మండలంలో రైతు భరోసా కేంద్రాలకు యూరియ ఎప్పుడు పంపిణి చేస్తారు రైతులకు సమాచారం అందించాలని పలువురు సర్పంచులు ఎంపీటీసీలు వ్యవసాయ అధికారులను నిలదీశారు సర్పంచులు అడిగిన పలు ప్రశ్నలకు అధికారులు సక్రమంగా జవాబు చెప్పకపోవడంతో తు తూ మంత్రంగా సమావేశం ముగిసింది.ఈ కార్యక్రమం లో ఎంపీపీ అమరావతికి. జడ్పీటీసీ సోమశేఖర్ కు .వైస్ ఎంపీపీలు శిరీష్ రెడ్డికి.జయ కుమార్.సర్పంచుల సంఘం అధ్యక్షులు కోకో ప్రకాష్ నాయుడుకు.ఎంపీడీవో మహేష్, రాష్ట్ర పంచాయతీ సంఘం కార్యదర్శి కుప్పాల మురళి, సర్పంచులు తోట శ్రీ హరి, పలువురు ఎంపీటీసీలు. సర్పంచులు వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు

# కష్టపడే వారికి పార్టీలో తగిన గుర్తింపు - దద్దాల



కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 31

ప్రతికూల పరిస్థితుల్లో పార్టీకి అండగా ఉండి, కష్టపడి పని చేస్తారో వారికి భవిష్యత్ లో తగిన గుర్తింపు,గౌరవం ఉంటుందని కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ తెలిపారు.పీసీపల్లి మండల కేంద్రం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మండల పార్టీ అధ్యక్షులు గోపవరపు బొర్రారెడ్డి ఆధ్వర్యంలో ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సర్పంచ్ లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.లి ముందుగా దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ కష్టకాలంలో పార్టీ జెండా పట్టుకుని ఎవరు నిలబడతారో జగనన్న 2.ా లో మొదటి ప్రాధాన్యత వారికి ఇస్తామని స్పష్టం చేశారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా మండలంలో పార్టీ బలోపేతానికి పనిచేయాలని మార్గదర్శనం చేశారు. రెండేళ్లుగా కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిందేమి లేదని, అవినీతి పెచ్చురిల్లి పోయిందని, ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు.అనంతరం మండల సర్పంచ్ లను దుశ్శాలువ తో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గోపవరపు బొర్రారెడ్డి,పెద్దిరెడ్డి ఓకే రెడ్డి,గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, సైకం ఏడుకొండలు రెడ్డి, మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# మినీ స్టేడియం పనులను పరిశీలించిన --ఎమ్మెల్యే ఉగ్రనరసింహ రెడ్డి



కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 31

కనిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో నూతనంగా నిర్మించనున్న మినీ స్టేడియం పనులను అధికారులుతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి మంగళవారం పరిశీలించారు.మినీ స్టేడియం కు కేటాయించిన స్థలం అందులో ఏర్పాటు చేయాలని సదుపాయలపై అధికారులు తో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి చర్చించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జయ లక్ష్మి,టీడీపీ పట్టణ అధ్యక్షులు ఫిరోజ్ అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసిటీని సందర్శించిన తైవాన్ వ్యాపార ప్రతినిధుల బృందం

## - పెట్టుబడి అవకాశాల పరిశీలన

శ్రీసిటీ,స్వర్ణ సాగరం మార్చి 31, 2026:

రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాల పరిశీలనలో భాగంగా తైవాన్ దేశానికి చెందిన ఐదుగురు వ్యాపార ప్రతినిధుల బృందం మంగళవారం శ్రీసిటీని సందర్శించింది. తైవాన్ నాన్-వోవెన్ ఫాబ్రిక్స్ ఇండస్ట్రీ అసోసియేషన్ (టిఎన్ఎఫ్ఐ) సంస్థ చైర్మన్ షెల్లీ చియన్ నేతృత్వంలో విచ్చేసిన వారికి శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ సాదర స్వాగతం పలికారు.పారిశ్రామిక పెట్టుబడులకు ప్రధాన గమ్యస్థానంగా శ్రీసిటీ ప్రత్యేకతలను వివరిస్తూ శ్రీసిటీ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ (బిజినెస్ డెవలప్మెంట్) బోడ్గన్ జార్జ్ సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. శ్రీసిటీ వ్యూహాత్మక స్థానం, వివిధ రంగాల పరిశ్రమలు, అత్యుత్తమ సామాజిక మౌళిక సదుపాయాలు, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల పారిశ్రామిక అనుకూల విధానాలను హైలైట్ చేశారు. అంతర్జాతీయ తయారీరంగ పరిశ్రమలకు గమ్యస్థానంగా శ్రీసిటీ ప్రాధాన్యతను విశదీకరించారు. తైవాన్ కు చెందిన రెచి ప్రెసిషన్ సంస్థ శ్రీసిటీలో డైకిన్ తో కలిసి ప్లాంట్ ఏర్పాటు చేయడాన్ని వారి దృష్టికి తెచ్చారు. వీరి పర్యటన చాలా ప్రత్యేకమైనదిగా భావిస్తున్నామని శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన ప్రకటనలో పేర్కొన్నారు. ఇది శ్రీసిటీ, తైవాన్ మధ్య ఆర్థిక, వ్యాపార భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. శ్రీసిటీ ప్రణాళికాబద్ధ అభివృద్ధి మరియు రాష్ట్ర ప్రభుత్వ ప్రో-యాక్టివ్ దృక్పథాన్ని ప్రశంసించిన షెల్లీ చియన్, శ్రీసిటీ సందర్శన పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇక్కడ పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థ అద్భుతమని కొనియాడారు. తమ పెట్టుబడులకు శ్రీసిటీ అనువైన కేంద్రంగా భావిస్తున్నామని, పరిశ్రమల ఏర్పాటు కోసం తప్పక పరిశీలి స్తామని తెలిపారు. పర్యటనలో భాగంగా, తైవాన్ ప్రతినిధులు శ్రీసిటీ అధికారులతో పరస్పర చర్చలు జరిపారు. పెట్టుబడి అవకాశాలు, మౌలిక వసతుల విస్తరణ, ఇతర వ్యాపార అంశాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. అనంతరం శ్రీసిటీ పరిసరాలను, పారిశ్రామిక కార్యకలాపాలను నేరుగా వీక్షించారు. తైవాన్ బృందంతో పాటు ఇన్వెస్ట్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక అభివృద్ధి మండలి ప్రతినిధులు పర్యటనలో పాల్గొన్నారు.



# ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు పదవి విరమణ

స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ

మండల కేంద్రంలోని కాంపాలెం గ్రామ పంచాయతీ లోని ప్రాథమిక పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయుడు రమేష్. ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయుడు ముద్దుల కృష్ణయ్య మార్చి 31 తేదీన మంగళవారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ జీవిత కాలంలో విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ తో కలిగిన విద్యను అందించినట్లు వారు తెలిపారు.. పాఠశాలలోని విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయులపై ఆధారపడి ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఆయన అనుభవ కాలంలో విద్యార్థులకు మంచి విద్యతోపాటు, మంచి ప్రవర్తనను అందించినట్లు వారు తెలిపారు..ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులుపాల్గొన్నారు.





# కనిగిరి మున్సిపాలిటీలో స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమాలు విజయవంతం





కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 31

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛతను ప్రోత్సహించే ఉద్దేశంతో ఐ.ఇ.సి కార్యకలాపాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. స్వచ్ఛ సర్వేక్షన్, స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం మున్సిపల్ కమిషనర్ పి. శ్రీధర్ నేతృత్వంలో కనిగిరి పట్టణంలోని పి.ఎం. శ్రీ జెడ్.పి.పి బాలికల ఉన్నత పాఠశాలలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్‌కు నాలెడ్జ్ పార్టనర్‌గా వ్యవహరిస్తున్న ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో స్వచ్ఛ క్లీనప్ డ్రైవ్, హ్యాండ్‌వాష్, వ్యర్థాల వర్గీకరణ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు విద్యార్థులకు తడి మరియు పొడి చెత్తను వేరు చేయడం, శుభ్రత యొక్క ప్రాముఖ్యత, సరైన చేతులు కడుక్కోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడం గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. విజయలక్ష్మి విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో శుభ్రతపై అవగాహన పెంపొందించడం మరియు స్వచ్ఛ సర్వేక్షణ లక్ష్యాల సాధనకు దోహదపడుతుందని శానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్ తెలిపారు.అనంతరం స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు.ఈ కార్యక్రమం లో ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ ప్రతినిధులు,హెల్త్ అసిస్టెంట్ చెన్నకేశవులు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు,స్వర్ణ వార్డు శానిటరీ సెక్రటరీ లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన ధర్మకర్త సోలా మల్లికార్జున రెడ్డి జన్మదిన వేడుకలు



రేణిగుంట స్వర్ణ సాగరం మార్చి 31

రేణిగుంట పట్టణంలోని గంగమ్మ గుడి ప్రాంగణం మంగళవారం ఉత్సాహభరిత వాతావరణంతో కళకళలాడింది. గంగమ్మ గుడి చైర్మన్, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు సోలా మల్లికార్జున్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తెలు గుదేశం ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో హా జరై ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, తెలు గుదేశం పార్టీ నేతలతో కలిసి అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టి భక్తులకు విస్తృతంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. జన్మదిన వేడుకలకు విశేషంగా తరలివచ్చిన అభిమానులు మల్లికార్జున్ రెడ్డిని పూలమాలలతో సత్కరించి, దుశ్శాలువాతో సన్మానించారు. పలువురు ఆయనతో కలసి ఫోటోలు దిగుతూ తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. నాయకులు మాట్లాడుతూ, గంగమ్మ గుడి జాతర నిర్వహణలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని, రాజకీయ అనుభవంతో ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన చూపుతున్న చురుకుదనం ప్రశంసనీయం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, సేవా భావం, నిబద్ధత, ప్రజల పట్ల కట్టుబాటు కలిగిన సోలా మల్లికార్జున్ రెడ్డి వంటి నాయకులను యువత ఆదర్శంగా తీసుకోవాలి అని పిలుపునిచ్చారు. సేవా దృక్పథం, నాయకత్వ లక్షణాలతో ప్రజల మన్ననలు పొందుతున్న ఆయన భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, మాజీ సర్పంచ్ జ్యోతి నారాయణ, చిన్నారెడ్డి, వి ఆర్ రావణాన్, మాజీ ఉప సర్పంచ్ జీ కే మునీర్ మిత్రబృందం సదాశివరెడ్డి, పుష్ప నాదం, కన్నా రెడ్డి, ఎంజీ రెడ్డి, రవి, పూల భాస్కర్, శ్రీకాళహస్తి నియోజకవర్గం టీడీపీ మైనారిటీ అధ్యక్షుడు అఫ్రోజ్, యువకులు, మహిళలు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో కారు డ్రైవర్ బీభత్సం ! 3 వాహనాలకు ప్రమాదం,ఒకరు మృతి

ఆటో బోల్తా,తీవ్రంగా గాయపడ్డ ఆటో డ్రైవర్ పైకి

దూసుకెళ్లిన మినీ లారీ అక్కడికక్కడే మృతి

మద్యం మత్తులో కారు డ్రైవర్ చేసిన ఘాతుకనికి.

ఓ కుటుంబంలో విషాదం















స్వర్ణసాగరం,సూళ్లూరుపేట మార్చ్ 31 :

సూళ్లూరుపేట ఆర్టీసీ డిపో సమీపన జాతీయ రహదారిపై మద్యం మత్తులో ఉన్న రాయి విజయ్ కుమార్ అతని భార్యతో కలసి కారులో ప్రయాణిస్తూ రోడ్డుపై బీభత్సాన్ని సృష్టించాడు.ఇది రోడ్డు ప్రమాదం కాదు,రోడ్డు హత్యగా చెప్పుకోక తప్పదు. బాధితుల సమాచారం మేరకు మల్లం గ్రామంలోని పోలేరమ్మ ఆలయమునకు వెళ్లి తిరుగు ప్రయాణంలో సూళ్లూరుపేటకు చేరుకున్నారు.ఈ ప్రమాదంలో దొరవారిసత్రం మండలం గోళ్ళపాలెం గ్రామానికి చెందిన కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.ఆటో డ్రైవర్ గుర్రం సుధాకర్ మృతి చెందగా భార్య కుమార్తె గాయపడ్డారు.కారు డ్రైవర్ మద్యం మత్తుకు మూడు వాహనాలు ఢీకొని ఒకరు బలయ్యారు.ఇది రోడ్డు ప్రమాదమా లేక రోడ్డు హత్య అనాలా.వివరాల్లోకి వెళితే సూళ్లూరుపేట నుంచి నెల్లూరు వైపుకు కారులో ప్రయాణిస్తున్న రాయి విజయ్ కుమార్ దంపతులు బయలుదేరిన కొద్ది నిమిషాలకి సరిగ్గా సూళ్లూరుపేటలోని ఆర్టీసీ డిపో సమీపన్న జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న ఆటోను మద్యం మత్తులో ఉన్న రాయి విజయ్ కుమార్ కారుతో ఆటోను వెనుక నుంచి ఢీ కొట్టడంతో ఆటో డ్రైవర్ సుధాకర్ (45) ఆటోలో నుండి కింద పడటంతో వెనుక నుంచి వేగంగా వస్తున్న మినీ లారీ ఆటో డ్రైవర్ పైకి దూసుకు వెళ్ళగా తలభాగం నుజ్జునుజుయి ఘటనా స్థలంలోనే మృతి చెందాడు.భార్య కుమార్తెలకు గాయాలతో బయటపడ్డారు భార్య,కుమార్తెలను ఇంటికి తీసుకు వెళుతున్న సమయంలో రోడ్డు ప్రమాదం రూపంలో మృత్యు కబళించింది.ఈ ఘాతుకానికి ఒడిగట్టిన కారు డ్రైవర్ మూడు వాహనాల ప్రమాదానికి కారకుడు స్థానికులు తెలిపారు.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి సహాయక చర్యలు చేపట్టారు.క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.గుర్రం సుధాకర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రి తరలించి ఘటనపై సూళ్లూరుపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

స్వర్ణసాగరం





# సల్మాన్ ఖాన్ వంశీ పైడిపల్లి సినిమాలో హీరోయిన్‌గా నయనతార!

ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో మరో భారీ క్రేజీ కాంబినేషన్ సెట్ అయింది. బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్, టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా నుంచి కథానాయికగా పరిచయం చేశారు మేకర్స్. ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో కథానాయికగా లేడీ సూపర్ స్టార్ నయనతారను ఎంపిక చేసినట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు, శిరీష్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. దిల్ రాజు నిర్మాణ సంస్థకు ఇది 63వ చిత్రం కావడం విశేషం. ఈ అప్‌డేట్‌ను వెల్లడిస్తూ.. ూఎజ63 ప్రాజెక్ట్‌లోకి ది క్వీన్ అడుగుపెట్టింది.. ఎంతో ప్రత్యేకంగా తెరకెక్కుతున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లోకి నయనతారను ఆహ్వానించడం తమకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని చిత్ర బృందం రాసుకోచ్చింది. నయనతార ఇప్పటికే షారుఖ్ ఖాన్ సరసన 'జవాన్' సినిమాతో బాలీవుడ్‌లో అడుగుపెట్టి రికార్డు స్థాయి బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకున్నారు. ఇప్పుడు మరోసారి బాలీవుడ్ అగ్ర హీరో అయిన సల్మాన్ ఖాన్‌తో ఆమె జతకట్టడం భారతీయ సినీ పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ ముగ్గురు దిగ్గజాలైన సల్మాన్ ఖాన్, నయనతార మరియు వంశీ పైడిపల్లి కలయికలో సినిమా వస్తుండటంతో ప్రేక్షకుల్లో అంచనాలు అప్పుడే ఆకాశాన్ని తాకుతున్నాయి. దర్శకుడు వంశీ పైడిపల్లి గతంలో దళపతి విజయ్ సరసన 'వారసుడు' (వారిసు) సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నారు. ఇప్పుడు సల్మాన్ ఖాన్‌ను ఆయన ఎలాంటి సరికొత్త కథతో చూపించబోతున్నారనే ఆసక్తి అందరిలోనూ నెలకొంది. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పూర్తి వివరాలు, ఇతర నటీనటులు మరియు సాంకేతిక నిపుణుల వివరాలను చిత్ర బృందం త్వరలోనే అధికారికంగా వెల్లడించనుంది.



# నేను ఈ క్యారెక్టర్ చేయగలనని నమ్మిన ప్రతీ ఒక్కరికి థాంక్యూ

హీరో కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరి ప్రియ జంటగా వస్తున్న లేటెస్ట్ లవ్ ఎంటర్‌టైన్ మూవీ 'చెన్నై లవ్ స్టోరీ'. అమృత ప్రొడక్షన్స్, మాస్ మూవీ మేకర్స్ బ్యానర్స్ పై ఎస్ కేఎన్, సాయి రాజేశ్ నిర్మిస్తున్నారు.రవి నంబూరి దర్శకత్వం వహిస్తుండగా.. మెలొడీ బ్రహ్మ మణిశర్మ సంగీతాన్ని అందిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ తుది దశలో ఉంది. ఈ క్రమంలోనే ప్రమోషన్స్‌లో జోరు పెంచిన చిత్ర బృందం..తాజాగా 'గుర్తుందా' సాంగ్ రిలీజ్ చేశారు. ఈ సాంగ్ లాంఛ్ ఈవెంట్‌లో పాల్గొన్న హీరోయిన్ శ్రీ గౌరి ప్రియ తన పాత్రపై ఆసక్తికర కామెంట్స్ చేసింది. 'గ్లింప్స్ రిలీజైనప్పటి నుంచి చెన్నై లవ్ స్టోరీ మూవీ మీద చాలా అంచనాలు ఏర్పడుతున్నాయి. ఈ సినిమాలో కిరణ్‌తో కలిసి వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. ఆయన ఈ చిత్రం తర్వాత మరింత గొప్ప ఇమేజ్ తెచ్చుకుంటారు. అలాగే ఈ మూవీలో ఇంత బరువైన, ప్రాధాన్యత ఉన్న క్యారెక్టర్ నేను చేయగలను అని నమ్మిన దర్శక నిర్మాతలకు థ్యాంక్స్ చెబుతున్నా. మణిశర్మ సంగీతంలో నటించడం ఒక గౌరవంగా భావిస్తున్నా' అని చెప్పుకొచ్చింది.

# నా డ్రీమ్ అదే.. రాకాస ఈవెంట్‌లో నిహారిక

మెగా డాటర్ నిహారిక నటిగా రాణిస్తూనే నిర్మాతగా కూడా దూసుకెళ్తున్నారు. కమిటీ కుర్రోళ్లు మూవీ తర్వాత నిర్మాతగా బిజీ అయిపోయారు. ప్రస్తుతం తన సొంతం బ్యానర్ పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్‌పై రాకాస అనే మూవీని నిర్మించారు. సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా వస్తోన్న ఈ చిత్రానికి మానస శర్మ దర్శకత్వం వహించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ చిత్రం ఏప్రిల్ 03న థియేటర్లలో సందడి చేయనుంది. తాజాగా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవెంట్‌కు హాజరైన నిహారిక నిర్మాతగా తన అనుభవాలను పంచుకుంది. ఇలాంటి సినిమా తీస్తున్నామనగానే చాలామంది సలహాలు ఇచ్చారని తెలిపింది. వీఎఫ్ఎక్స్ విషయంలో పెద్ద పెద్ద సినిమాలే కష్టపడాల్సి వస్తోంది.. మీది చిన్న బడ్జెట్ సినిమా.. చాలా ఇబ్బంది పెడతారు చూసుకోండని నాతో చెప్పారని గుర్తు చేసుకుంది. ఏం చేసినా మాటలు అనే వాళ్లు అంటూనే ఉన్నారు. అందుకే నేను చేయాలనుకున్నది చేస్తూనే ఉంటానని తెలిపింది. ఓ మంచి సినిమా తీశాం.. జనాల్లోకి తీసుకెళ్లడానికి బాగా ప్రమోట్ చేస్తున్నామని నిహారిక వెల్లడించింది. ఇంటింటికి వెళ్లి సినిమా చూపించడానికి కూడా రెడీగా ఉన్నామని నిహారిక పేర్కొంది. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్‌లో భాగమైన ప్రతి ఒక్కరికీ సొంతిల్లు, కారు ఉండాలని ఆశిస్తున్నట్లు నిహారిక తన డ్రీమ్‌ను బయటపెట్టింది. కమిటీ కుర్రోళ్లు మూవీతో 11 మంది కొత్త వాళ్లను పరిచయం చేశానని నిహారిక తెలిపింది.





# ఫాంటసీ థ్రిల్లర్‌లో స్వీటీ.. ట్రైలర్ చూశారా?

బాహుబలి సినిమాలతో పాన్ ఇండియా క్రేజ్ సొంతం చేసుకున్న అనుష్క శెట్టి.. బరువు సమస్యల కారణంగా తర్వాత మూవీస్ చేయడం చాలా తగ్గించేసింది. అప్పుడో ఇప్పుడో అన్నట్లు చేస్తూ వస్తోంది. 2023లో 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి'తో హిట్ అందుకున్న ఈ హీరోయిన్.. గతేడాది 'ఘాటీ'తో ఘోరమైన డిజాస్టర్ చవిచూసింది. ఇప్పుడు 'కథనార్' అనే మలయాళ చిత్రంతో వచ్చేందుకు సిద్ధమైంది. ఫాంటసీ థ్రిల్లర్ స్టోరీతో తీసిన ఈ సినిమాని తెలుగు, తమిళంలోనూ రిలీజ్ చేయనున్నారు. తాజాగా ఈ చిత్ర ట్రైలర్ విడుదల చేశారు. ఇందులో అనుష్కకి రెండు మూడు షాట్స్‌కి మాత్రమే పరిమితం చేశారు. విజువల్స్ బాగున్నాయి గానీ కాన్సెప్ట్ అర్థమై అర్థం కానట్లు అనిపించింది. డబ్బింగ్‌లో ఉపయోగించిన తెలుగు పదాలు కూడా సగటు ప్రేక్షకుడికి అర్థం కాని విధంగా ఉన్నాయి. జయసూర్య హీరోగా నటించిన ఈ చిత్రంలో అనుష్క శెట్టి హీరోయిన్. ప్రభుదేవా, శాండీ మాస్టర్, వినీత్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ ఏడాది జూలై ఆగస్టులో థియేటర్లలోకి మూవీ రానుందని తెలుస్తోంది. రోజిన్ థామస్ దర్శకుడు. అనుష్కకి ఇది 50వ మూవీ కావడం విశేషం.

# ఆదర్శ కుటుంబంలో అదే మెయిన్ హైలైట్..



విక్టరీ వెంకటేశ్, డైరెక్టర్ త్రివిక్రమ్ కాంబినేషన్‌లో వస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైన్మెంట్ చిత్రం 'ఆదర్శకుటుంబం'. చాలా కాలం తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న ఈ మూవీని హారికా అండ్ హాసిని క్రియేషన్స్ అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందిస్తున్నాయి.అనౌన్స్‌మెంట్ నుంచే ఈ చిత్రంపై సూపర్ బజ్ క్రియేట్ కాగా.. సమ్మర్ స్పెషల్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఈ మేరకు సైలెంట్‌గా షూటింగ్ కూడా కానిచ్చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఇంట్రెస్టింగ్ అప్డేట్ వచ్చింది. ఈ మేరకు "ఆదర్శకుటుంబం'లో ప్రీ-క్లైమాక్స్‌లో వచ్చే స్పెషల్ కామెడీ ఎపిసోడ్ ప్రధాన హైలైట్‌గా నిలవనుందని సమాచారం. వెంకీ కామెడీ టైమింగ్, త్రివిక్రమ్ పంచ్ డైలాగ్స్ కలిసి మళ్లీ నవ్వుల పండుగ తెచ్చేలా ప్లాన్ చేస్తున్నారు. ఇక త్రివిక్రమ్ మార్క్ రైటింగ్‌తో పాటు ఫ్యామిలీ ఎమోషన్స్ కూడా ఈ సినిమాకు బలం కానున్నాయి. సమ్మర్ రిలీజ్ టార్గెట్ చేస్తూ, ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఆకట్టుకునేలా మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు' అంటూ ఓ పోస్ట్ వైరల్ కాగా.. వెయిటింగ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్లు.